ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి గృహములకు
సత్య నిరూపణతో, వ్యంగ్య చిత్రాలతో, కాలాను వర్తనతో వెలువడుచున్నది. తప్పక చదవండి!

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
గురువారం
15-3-1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 65
సంచిక: 337
పుటలు: 6
వెల: 30 పైసలు

అమృతాంజనము
ఒళ్ళు నొప్పులను చప్పున తగ్గించే చల్లని మందు

మంత్రాలయం సంఘటనపై మంత్రి బాగారెడ్డి రాజీనామా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి నేడు తమ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ విషయం పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. మంత్రాలయంలో హరిజన శాసనసభ్యుడు శ్రీ ఎ. ఈరన్నకు అమర్యాద జరిగినట్లు వచ్చిన ఆరోపణలో తమ పేరు ప్రస్తావనకు వచ్చిన దృష్ట్యా, శ్రీ బాగారెడ్డి తమ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

శ్రీ ఈరన్న ఉదంతంపై శాసన సభ సంఘం ఇప్పుడు దర్యాప్తు జరుపనున్నది.

శ్రీ బాగారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ తాము యివాళ ఉదయం 11.30 గంటలకు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని కల్సుకొని, పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపామని అన్నారు. సభా సంఘాన్ని నియమించాము కదా ఎందుకు భంగారు పడతారని ముఖ్యమంత్రి తమతో అన్నారని శ్రీ బాగారెడ్డి తెల్పారు.

మంత్రాలయ ఉదంతం గురించి తమపై రాజకీయ స్వార్థశక్తులు అనవసరమైన ప్రచారం చేస్తున్నాయని శ్రీ బాగారెడ్డి చెప్పారు. మంత్రాలయంలో తాను ఇతర శాసనసభ్యులు, గర్భాలయంలో వున్నప్పుడు, శాసనసభ్యుడు శ్రీ ఈరన్న కూడా తమ ప్రక్కనే వున్నారని మంత్రి తెలియజేశారు. సభా సంఘం ఈ ఉదంతం దర్యాప్తు చేస్తున్నందున తాము వివరాలలోకి వెళ్లదలచలేదని శ్రీ బాగారెడ్డి చెప్పారు.

ఈ విషయంలో తమ మనసు నిర్మలంగా వుందని, అస్పృశ్యత నివారణ, హరిజనుల ఆర్థిక, సాంఘిక అభ్యున్నతికి కాంగ్రెస్(ఐ) పార్టీ వజ్ర సంకల్పంతో కృషి చేస్తున్నదని శ్రీ బాగారెడ్డి అన్నారు. కాంగ్రెస్(ఐ)పార్టీని అప్రతిష్ట పాలు చేసేందుకు, రాజకీయ స్వార్థ పరశక్తులు గోరంతలు కొండంతలు చేస్తున్నాయని ఆయన వివరించారు.

తాము పంచాయతీరాజ్యశాఖ మంత్రిగా హరిజన, గిరిజనులకు పంచాయితీలు, పంచాయితి సమితులు, జిల్లా పరిషత్తులలో ప్రాతినిధ్యానికి చట్ట రీత్యా కేటాయింపులు చేశామని, ఇది అపూర్వమని, ఇటువంటి కేటాయింపులు దేశంలో ఎక్కడా జరగలేదని శ్రీ బాగారెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వం పట్ల శ్రీ బాగారెడ్డి అచంచల విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. పార్టీలో ఉన్నత ప్రమాణాలు, సంప్రదాయాలు సృష్టించడానికి పరిపాలన ప్రయోజనాల దృష్ట్యా, తాము మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నామని, తమను వెంటనే పదవీ బాధ్యతల నుండి విడుదల చేయవలసిందని, శ్రీ బాగారెడ్డి ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

సభా సంఘం తీర్పు వరకు తాము వేచి వుండేవారమని, అయితే దురదృష్ట కరమైన వాతావరణం ఏర్పాటుకు యత్నాలు జరుగుతున్నందున, రాజీనామా చేయాలని తాము నిర్ణయించినట్లు శ్రీ బాగారెడ్డి తెల్పారు.

కృష్ణమూర్తి రాజీనామా

సహకారశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి కూడా తమ పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. మంత్రాలయంలో శ్రీ ఈరన్నపై అమర్యాద జరిగినట్లు ఆరోపణ సంఘటనతో సంబంధించి, ఆ సమయంలో శ్రీ కృష్ణమూర్తి కూడా అక్కడ వున్నారు. శ్రీ కృష్ణమూర్తి తమ రాజీనామాను ముఖ్యమంత్రికి పంపారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తమ పదవికి రాజీనామా ఇస్తూ అందచేసినరాజీనామాలేఖలో తదనుగుణంగా చెప్పారు:

"ఈరన్న వ్యవహారం దుర్భింతతో రాజకీయ రంగమును తగిలించి కొందరు దుష్ప్రచారాన్ని చేస్తున్నారు. మంత్రి బాగారెడ్డి వెంట నేను నల్గురు శాసనసభ్యులమూ వెళ్లాము. రాజకీయ ప్రయోజనాల సాధిన దలచిన వారి దుష్ప్రచారాన్ని తమ్ము చెయ్యడానికి శ్రీ బాగారెడ్డి మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారని నాకు తెలిసింది. నేను మంత్రిగారి ధావాలతో ఏకీభవిస్తూ నా పదవికి రాజీనామా తమకు సమర్పిస్తున్నాను.

తమరు నా ఎడ ఇంతకాలం చూపిన ఆదరాభిమానాలకు నిరంతరమూ కృతజ్ఞుడను. మీ నాయకత్వానికి, పార్టీకి నా భక్తి తాత్పర్యాలు సదా ఉండగలవని మాట ఇస్తున్నాను."

మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి ఆలయ ఆవరణలో హరిజన శాసన సభ్యులతో వచ్చిస్తున్న సుజయేంద్ర తీర్థస్వామీజీ.

తెన్నేటికి గుండెపోటు

హైదరాబాదు, మార్చి 14: ప్రముఖ జనతా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం గుండెపోటుతో విశాఖపట్నంలోని కె. జి. ఆసుపత్రిలో చేర్చబడ్డారు. శ్రీ విశ్వనాథంకు 9 వ తేదీన స్వల్పంగా గుండెపోటు వచ్చింది. అయితే ఆయన దానిని అలక్ష్యంచేసి ఒక మీటింగ్‌కు కూడా హాజరయ్యారు. దాని 10 వ తేదీన ఆయనను పరీక్షించిన వైద్యులు కె. జి. ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలో ఆయనను పరామర్శ చేసిన శ్రీ లచ్చన్న హైదరాబాద్ తిరిగి వచ్చారు.

14 వ తేదీ రాత్రి విశాఖపట్నంనుంచి శ్రీ లచ్చన్నకి అందిన సమాచారం ప్రకారం రాత్రి 8 గంటలకు శ్రీ విశ్వనాథంకి రెండవ సారి గుండెపోటు వచ్చింది. ఆయన స్వల్పంగా తేరుకున్నారని, ఆయనని అపార్థిలలో ఒక వైద్యుల బృందం గమనిస్తోందని కూడా శ్రీ లచ్చనకు తెలియజేయబడింది.

శ్రీ విశ్వనాథం పరిస్థితి గురించి శ్రీ లచ్చన్న, రాష్ట్ర పతికి, ప్రధానమంత్రికి, కేంద్ర ఆరోగ్యమంత్రికి, టెలిగ్రాములు పంపించారు. ఈ విషయాన్ని గురించి మఖ్య మంత్రిదా. చెన్నారెడ్డికి కూడా తెలియజేశారు.

భారత్-రష్యా మధ్య అన్ని విషయాల్లో అంగీకారం: కోసిగిన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14: సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ మార్చి 9 వ తేదీన ఢిల్లీ రావటంతో ఉభయ దేశాల ఉన్నత నాయకుల మధ్య ప్రారంభమైన సుదీర్ఘ చర్చలు బుధవారం సాయంత్రం సమాప్తమైనాయి. చర్చల అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ కోసిగిన్ "అన్ని విషయాలలోనూ మేముఏకీభవించాం" అని అన్నారు.

ఈ చర్చల సందర్భంగా ఉభయ దేశాల ప్రధానులమధ్య 5 విడతల అంతరంగిక చర్చలు జరిగాయి. ఈ చర్చలు చాలా జయప్రదంగా జరిగాయని ప్రధాని ఇందిరా శ్రీ వాజ్‌పేయి అన్నారు.

భారత ప్రజలు, నాయకులు శాంతిని కాంక్షిస్తుండటంవలననే ఉభయ దేశాల మధ్య అన్ని విషయాలలోనూ ఏకీభావం ఏర్పడిందని శ్రీ కోసిగిన్ అన్నారు. రష్యాకూడా శాంతికి అంకితమైన దేశమని, అందువలన చర్చలు ఏకోన్ముఖంగా జరిగాయని, చర్చలలో ఒండొరులను అభినందించుకోవటం మాత్రమే జరిగిందని శ్రీ కోసిగిన్ వివరించారు.

విభుత్వాంపై చైనా దాడి విషయమే గాక కంపూచియా పరిణామాలు గురించి కూడా ఈ చర్చలలో ప్రస్తావనకు వచ్చింది. భారత ప్రభుత్వం కంపూచియా కొత్త ప్రభుత్వాన్ని ఇంకా గుర్తించలేదు. కొత్త ప్రభుత్వానికి తన ప్రాంతంపై సమర్థమైన అజమాయిషీ లభించినపుడే గుర్తించాలన్నది భారత వైఖరి.

చర్చలు సందర్భంగా శ్రీ వాజ్‌పేయి తమ చైనా పర్యటన అనుభవాలు గురించి వివరించారు. ఈ అనుభవాలను శ్రీ కోసిగిన్ ఎంతో ఆసక్తితో విన్నారు. పెకింగ్‌లో జరిగిన చర్చలలో భారత్—రష్యా సంబంధాల విషయం చర్చించబడలేదని తెలుసుకున్న శ్రీ కోసిగిన్ ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

5 ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ మార్చి 14: భారత్, రష్యాలు నేడు ఐదు ఒప్పందాలపై సంతకాలు జరుపుకున్నాయి.

రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్, ప్రధాని శ్రీ మొరార్జీ సమక్షంలో సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాలలో ఆర్థిక, వ్యాపార, సాంకేతిక రంగాలలో సహకారానికి సంబంధించిన ముఖ్యమైన ఒప్పందం కూడా ఉన్నది. ఇది ఉభయదేశాల ఆర్థిక, వ్యాపార సంబంధాల విషయంలో 10—15 ఏళ్ళకాలానికిరూపొందించిన కార్యక్రమం.

మిగతా ఒప్పందాలు వైద్యశాస్త్రం, వైద్య సేవల రంగంలో బదేళ్ళ ఒప్పందం, భారత బియ్యానికి బదులు రష్యా 6 లక్షల టన్నుల క్రూడాయిల్‌ను సప్లయ్ చేయడానికి ఉద్దేశింపబడిన ఒప్పందం, రెండేళ్ళ సాంస్కృతిక ఒప్పందం. సాంస్కృతి ఒప్పందాల మార్పిడికి సంబంధించిన మరో ఒప్పందం.

ఆర్థిక, వైజ్ఞానిక, సాంకేతిక సహకారానికి సంబంధించిన 10—15 ఏళ్ళ కార్యక్రమం ముందు కాలానికి అభివృద్ధిమైన గమ్యాలను, ప్రాజెక్టు లను, పరస్పరం ప్రయోజనకరమైన ఆర్థిక, వ్యాపార, శాస్త్ర, సాంకేతిక సహకారం పద్ధతులను, స్వరూపాన్ని నిర్ధారిస్తుంది.

ఈ కార్యక్రమం మొదట 1977 అక్టోబరులో శ్రీ దేశాయ్ రష్యాను సందర్శించినప్పుడు ప్రతిపాదింపబడింది. దీనిలో ఏడు సెక్టర్లు ఉన్నాయి. వాటిలో భారత్‌లో పారిశ్రామిక, తదితర ప్రాజెక్టు లను నిర్మించడం ముమ్మరంగానే ఉన్నాయి.

ప్రస్తుతం భారత్‌లో నిర్వహింపబడుతున్న, రష్యా సహాయం కల ప్రాజెక్టుల నిర్వహణను మెరుగుపరచడానికి, తృతీయ దేశాలలో ప్రాజెక్టుల డిజైనింగ్, నిర్మాణంలో సహకారానికి, ఉత్పత్తి రంగంలో సహకారం, పెన రైజేషన్, వ్యాపార, శాస్త్ర, సాంకేతిక రంగాలలో పథకాల రచనకు కూడా ఇది ఉద్దేశింపబడింది.

రాజీనామా లేఖ: ముఖ్యమంత్రి పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 14: "పంచాయతీరాజ్య శాఖామంత్రి శ్రీ బాగారెడ్డి మంత్రాలయ సంఘటనపై జరుగుతున్న దుష్ప్రచారానికి అనమ్మతిగా ఈ సాయంత్రం నాకు తమ మంత్రిపదవికి రాజీనామా లేఖను అందచేశారు. అది నేను పరిశీలిస్తున్నాను" అని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి బుధవారం రాత్రి తార్నాకలో మంత్రివర్గ సమావేశానంతరం పత్రికలవారికి చెప్పారు. గురువారం శ్రీ బాగారెడ్డి రాజీనామాను శాసనసభలో ప్రతిపక్షం మంత్రి వర్గంపై చర్చను ప్రారంభిస్తున్న అవిశ్వాస తీర్మానంపై బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి తమ సహచరులతో సంప్రతింపులు జరిపారు.

ముఖ్యమంత్రి ఇల్లాఅన్నారు: శాసనసభ్యుడు ఈరన్న నాతో ఇదివరకు మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠానికి వచ్చారు. ఆయనకు నాతో పాటు శాలువ ఇచ్చారు. అప్పుడైనాడు, మంత్రి శ్రీ బాగారెడ్డి మన్నిని దిర్మించినప్పుడు అతను లోపలికి వెళ్లాడు. అదీ అతనే ఒప్పుకుంటున్నాడు. ఎవరో పిలుస్తున్నారని బయటకు వెళ్లాడు. బయట మూడునాలుగు వేల జనం ఉన్నప్పుడు ప్రశాంతంగా పూజ జరగడానికి ఎవరో గడియ పెట్టారు. అందుకు మంత్రాలయ స్వామిమఠానివి గాని, రాఘవేంద్రస్వామి మఠాన్ని గాని, ప్రభుత్వాన్ని గాని నిందించవలసిన పని లేదు. శాసనసభ సంఘం ఎదుట అన్ని వ్యవహారాలు విచారింపబడ గలవు.

"శ్రీమతి ఇందిరాగాంధిని పత్రికలవారు అడిగినప్పుడు అతను అందర్ని కలుస్తానాడని అనే అన్నది. ప్రధానిని నేను కలుసుకున్నప్పుడు రాఘవేంద్రస్వామి మఠాన్ని నేను మఠానికి వెళ్లినప్పుడు ఒక పార్లమెంటరీ సెక్రటరీ ఈరన్నతో సహా నల్గురు ఎం. ఎల్. ఎలు. నా వెంట ఉన్నారు. మఠం లోపలికి మేమంతా వెళ్లి సమాధి నన్నిధిన ఆశీసులయ్యాము. మా అందరికీ పెద్దల కిచ్చే విధంగా ఆలయ మర్యాదలతో స్వాగతమిచ్చారు. ఈరన్న నా వెనక కూర్చున్నారు. అతను ఎప్పుడు బయటకు వెళ్లాడో నాకు తెలియదు. హారతి జరుగుతూండగా మేమంతా పూజ చూడటంలో నిమగ్నులమై ఉన్నాము. తర్వాత ఆయన మళ్లీ రాలేకపోయాడని తెలుసుకున్నాను. అందులోని ఎంచిచెడ్డల జోలికి ప్రస్తుతం నేను పోవడం మంచిదిగాదు. ఈ ఉదంతమంతా శాసనసభ సంఘం ఎదుట వివరణలో ఉన్నది గనుక." బలహీన వర్గాల సముద్ధరణకు, ముఖ్యంగా హరిజన, గిరిజనులను ఉద్ధరణకు ఏమైనా చెయ్యడానికి నేను బాధ్యత గల ఇందిరాకాంగ్రెసు వాదిగా అంకితమై ఉన్నానని తమకు తెలుసు. అస్పృశ్యతా నివారణకు భంగం కలిగే ఏ వ్యవహారంలో నేను ఎప్పుడూ భాగస్వామిని గానని నేను స్పష్టంగా ఎనమని చేస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధి అధ్వర్యాన మనము, మన పక్షము హరిజనులకు గిరిజనులకు ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో ఉద్ధరించడానికి దీక్షాకంకణబద్ధులమై ఉన్నాము. రాజకీయంగా ప్రయోజనాన్ని సాధింపబలిచే వ్యక్తులు, పక్షాలు అనవసర ప్రచారం తెచ్చి అసలు విషయాన్ని కప్పిపుచ్చి మన పార్టీని అప్రతిష్ట చెయ్యపూనుకున్నవి. హరిజనులపై అత్యాచారాలను అచేకోర్కు ఎదిర్చి నిరంతరం అవి జరగకుండా పోరాడుతున్నాం. అనేకరంగాలలో బలహీనవర్గాలను మీ మహా నాయకత్వంలో మనమూ ఉద్ధరించడానికి దానికి కృషి చేసి అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నాము. తమ నాయకత్వాన నేను పంచాయితీరాజ్యమంత్రిగా గ్రామ పంచాయితీల్లోనూ, పంచాయితీ సమితుల్లోను జిల్లా పరిషత్తులలోను హరిజనులకు గిరిజనులకు ప్రత్యేక స్థానాలు కేటాయిస్తున్న బిల్లులకు నేను సారథ్యం వహించాను. దాన్ని ఆమోదించడం భారతదేశంలోనే అనన్యమైన విజయంగా ఎంచాలి. అందుకు నేను, మన పార్టీ న్యాయంగా గర్వించవలసి వుంటుంది.

ఈరన్న వ్యవహారాన్ని అనవసర ప్రచారం మిచ్చి పెద్ద చెయ్యడంలో మన ప్రత్యర్థులలో దుర్భింత నాకు కనిపిస్తుంది.

"మన పార్టీకి ఎట్టి అప్రతిష్ట రాకూడదు. అందుకు నేను కొంత బాధ, ఆవేదనతో జాగ్రత్తగా ఆలోచించి మంత్రిమండలి నుంచి మంత్రి పదవికి రాజీనామా ఇవ్వడానికి నిశ్చయించుకున్నాను. మనపార్టీ, సంప్రదాయాలకు సిద్ధాంతాలకు అనుగుణంగా, పరిపాలనా శ్రేయస్సు దృష్ట్యా నేను ఈ పని చేశాను. సాధ్యమైనంతత్వరలో నా రాజీనామాను తాము ఆమోదించి నా పదవి నుంచి నాకు విమోచన ఇప్పించమని ప్రార్థిస్తున్నాను."

నేను శాసనసభా విచారణ సంఘం కార్యకలాపాలు మొగిసే దాకా నిస్సంకోచంగా ఆగేవాడినే. కాని కొంత శోచనీయమైన వాతావరణం సృష్టించ ప్రయత్నం జరుగుతున్నందు వల్ల ఆలస్యం వనికి రానందు వల్ల నాకు ఇట్టి నిర్ణయం తీసుకోక గత్యంతరం లేకపోయింది.

మంత్రి పదవికి నేను రాజీనామా ఇచ్చినా మీకు, మనపార్టీకి నా అండదండలు సదా ఉండగలవు అని బాస చేస్తున్నాను. పంచాతిగా నేను పదవిని నిర్వహించినంత కాలమూ తాము నా ఎడ చూపిన ఆదరాభిమానాలకు సదా కృతజ్ఞుడను. దానిని నా జన్మలో మరచిపోను. నా పదవి నిర్వహించినంత కాలమూ తాము నాకు అందించిన సహకారానికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మీ మహా నాయకత్వానికి, పార్టీకి నా భక్తి తాత్పర్యాలు సదా ఉండగలవని మాట ఇస్తున్నాను."

తెర వెనుక గాథ

హైదరాబాదు, మార్చి 14: మంత్రి బాగారెడ్డి రాజీనామాను గూర్చి తెరవెనుక గాథలు కొన్ని వినిపిస్తున్నవి.

మంత్రి శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షతను హరిజన మంత్రులు ఈ విషయమై ముఖ్యమంత్రి చర్య తీసుకొనకపోతే తాము తమ పదవులకు రాజీనామా ఇస్తామని బెదరించినటుల రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈరన్న తమకు అవమానం జరిగినదని ముఖ్యమంత్రికి ఇచ్చిన విజ్ఞప్తిపై ఎట్టి చర్య తీసుకోలేదనీ, పొరపాట్కుల సంఘం వారు వాసినా ఏమీ కదలలేదని చెబుతున్నారు.

శాసనసభలో ఈ వ్యవహారం వచ్చి, ప్రధాని దాకా, ఢిల్లీ దాకా ఈ వ్యవహారం వెళ్లాక ఎలాగో సర్దుబాటు చెయ్యాలని కృషి ప్రారంభించినట్టుల అంటున్నారు. పైగా గురువారం దళితవర్గాల వారు ఈ సంఘటనకు అసమ్మతిగా మంత్రి బాగారెడ్డి రాజీనామా కోరుతూ, మంత్రాలయ స్వామిని నిర్బంధంలోకి తీసుకోవాలని డా. అంబేద్కర్ విగ్రహం నుంచి శాసనసభ దాకా పూర్ణగింపు తలపెట్టారు. అందుకు ఈ విధంగా మంత్రి బాగారెడ్డి రాజీనామా ఇస్తే మంచిదని కొందరి సలహా పై ఆయన ఈ పని చేశారని కొందరు చెబుతున్నారు.

ఇంతకూ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి శ్రీ బాగారెడ్డి రాజీనామాను ఆమోదిస్తారా లేదా అనే దానిపై పూహాగానం చాలా జరుగుతోంది. కొందరు ఆమోదించరని, అవసరం లేదని అంటున్నారు. కొందరు రాజీనామా ఆమోదించ అవసరం లేదని అన్నారుట. కొందరు ఆమోదిస్తే ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారుట. ముఖ్యమంత్రి ఈ విషయమై మంచిచెడ్డలు తీరిజ వేసుకుంటున్నారు. సమయానుకూలంగా వారి నిర్ణయం ఉండగలదని భావిస్తున్నారు. రేపు అవిశ్వాస తీర్మానంపై మాట్లాడే ప్రతిపక్ష సభ్యుల విమర్శలలో తీవ్రత తగ్గవచ్చునని ప్రభుత్వ విర్వాహకులు పన్నిహితులు ఆశిస్తున్నారు.

ఇక వారి రాజీనామా ఆమోదించే దాకా హరిజనుల ఆందోళన పెరుగవచ్చునని, ఈ ఆందోళన ఎక్కడకు దారి తీస్తుందో చెప్పలేమనీ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. పరిస్థితిని గమనిస్తూ ఇక ప్రతిచర్యల వ్యూహానికి ఎదురు చూస్తున్నటుల కని పిస్తున్నది. మంత్రి బాగారెడ్డి సన్నిహితులు ఆయన మంత్రి పదవికి ఇచ్చిన రాజీనామాపై విస్తుపోయి వున్నారు. ఇంతవరకు ఈ వ్యవహారం దేకుతుందని వారు వూహించలేదు.

బాలుని మృతి

పంజీపతెడ్డినగర్ కాలనీలో 17 సంవత్సరాల బాలుడు హోలీ లోజన రంగులు పూసుకునే ఆటల్లో పాల్గొని ఆ ప్రాంతంలో వున్న ఒక బావిలో కొంతమంది బాలురతో కలిసి స్నానం చేస్తూ బావిలో మునిగి మరణించాడు. అతని తండ్రి శ్రీ పద్మనాభం టెక్స్‌టైల్ బుక్ ప్రెస్ అసిస్టెంట్ డైరెక్టరుగా పని చేస్తున్నారు.

మంత్రాలయంలో హరిజనులకు శేషవస్త్రాలు

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

మంత్రాలయం, (కర్నూలుజిల్లా) మార్చి 14 9 మంది శాసనసభ్యుల అధ్వర్యములో హరిజన కుటుంబాలకు చెందిన సుమారు 500 మంది నేడు మధ్యాహ్నం 12.30 గం. లకు మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠాన్ని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

హరిజన శాసన సభ్యులకు, కర్మనానికి వచ్చిన ఇతర హరిజన పురుషులకు మఠం యాజమాన్యం శేష వస్త్రాలను బహూకరించారు. మఠంలో ప్రవేశానికి ముందు హరిజనులు మఠం ప్రక్కగా ప్రవహిస్తున్న తుంగభద్రలో హరిజనులు స్నానం చేటారు. శాసన సభ్యులు శ్రీయుతులు శ్రీ బి.కృష్ణయ్య, శ్రీ టి. రాజు, జి. సయిదయ్య, ఎ. అదిం, డాక్టర్ ఆర్. ఎం. మనోహర్, కె. దినరాజు, డి. నరసయ్య, హనుమంతరెడ్డి, ఇటీవల హరిజన శాసన సభ్యుడు శ్రీ ఎం. ఈరన్నను మఠంలో ప్రవేశానికి నిరోధించిన విషయమై మఠం మేనేజర్ కె. రంగనాథరావుతో చర్చలు జరిపారు మేనేజరు ఈ సంఘటనపై ఇలా చెప్పారు. 1978 నవంబరు 24న పంచాయితీ రాజ్యశాఖమంత్రి శ్రీ బాగారెడ్డి ఉద్యోగుల 9—11 గంటల మధ్య రావలసి యుండగా 12—, 12.15 గంటలు మీరుతున్నందున ఆ అప్పుడు ఎదురు వచ్చారు. ఆయనకు ఏర్పాటు చేసిన అతిథి గృహములోకాక, ఆర్. అండ్, బి, గెస్ట్ హౌస్‌లో దిగారు. శ్రీ బాగారెడ్డితో 30—40 మంది ప్రధానద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించారు. వీరిలో శాసన సభ్యులు శ్రీ హనుమంతరెడ్డి, శ్రీ హెచ్. సత్యన రాయణ, ఎం. ఈరన్న ప్రభృతులు ఉన్నారు. లోపల వెనుక వైపు గేటు ఒకటి ఉంది. ఆ గేటునుంచి స్వాములు వారు పూజలు చేసే చోటికి వచ్చారు. 11—30కి పూజలు ప్రారంభమయ్యాయి. "ఎవరో మిమ్ము పిలుస్తున్నారు, మెసేజర్‌ను చూడండి" అని ఎవరో శ్రీ ఈరన్నకు చెబితే, ఆయన మేనేజరు వద్దకు వెళ్లారు. అప్పుడు మేనేజరు తమ గదిలో పని చేసుకుంటున్నారు మేనేజర్‌నుశ్రీ ఈరన్న అడుగగా, "ఎవరూ మిమ్ము పిలువలేదు," అని సమాధానం చెప్పారు. అప్పుడు పూజ అయిపోతున్న సమయం వచ్చింది. జే గంటలు వినిపించాయి. వచ్చిమంగ ఉన్న గేటును స్వాములు వారికి ప్రముఖులకు మాత్రం పూజారులను నియమిస్తారా అని అడుగగా, ఆ సమయములో తీసివేస్తారు శ్రీ ఈరన్న బహుశా ఈ గేటును తటి ఉంచవచ్చు. జే గంటలు మ్రోగుతున్నందున ఆ అప్పుడు వినరికి వినపడి ఉండదు."

మఠంలో ఉన్న స్వామీజీ సుజయోంద్ర తీర్థ స్వాములు వారిని ఈ సంఘటనలగురించి అడుగగా, అప్పుడు తాము పూజలో ఉన్నామనీ, తమకేమీ తెలియదని చెప్పారు

మఠంలో పెద్దలకు బహుమతులు ఇవ్వడం గురించి ప్రశ్నించగా, ఇక్కడికి వచ్చిన వారికి శేషవస్త్రాలు మాత్రం ఇస్తామనీ, నిలువెంబడ బహుమతులు యివ్వమనీ, బడ్జెట్‌లో కేటాయింపులను బట్టి మాత్రమే ఇస్తు జరుగుతుందనీ, చెప్పారు. మఠానికి శ్రీమతి సదాలక్ష్మి, శ్రీ మనస్వామి ప్రభృతులు ఏర్పాటునుంచో వస్తున్నారనీ, ఇక్కడికి భక్తులు వస్తున్న ఏ కులాలవారిని నిరోధించే ప్రశ్నేలేదనీ, అస్పృశ్యతా నిర్మూలన చట్టం అమలులో లేనప్పటినుంచే లోకాచారం ప్రకారం దాయమనీ, విదేశీయులు, క్రైస్తవులు వెక్కువమంది వస్తున్నారనీ కూడా ఆయన తమిళనాడులో విషయం తమకు తెలియదనీ, ఇక్కడ వంశపారంపర్యంగానే పూజారులు వస్తున్నారని చెప్పారు. బిక్షతో వచ్చే వినరికి నిరోధించే అధికారం తమకులేదని అన్నారు.

శ్రీ ఈరన్న తలుపు కొటిన తరువాత ఆలయం, పది నిమిషాల్లో పూజపూర్తి అయిందనీ, ఈ ఆందోళన ఎక్కడకు దారి తీస్తుందో అందరూ బయటకు వచ్చారనీ, "నన్ను ఒక్కడిని బయట ఉంచి మీరే పూజ చేసుకొన్నారు. నేను మనిషికాదా" అంటూ శ్రీ ఈరన్న మిగతా శాసన సభ్యులతో వారించినట్లు తమకు తెలిసిందని మఠం మేనేజర్ చెప్పారు.

ఇటువంటి విచక్షణ ఎందుకు చూపారని మంత్రి శ్రీ బాగారెడ్డి తమను అడిగారనీ, విచక్షణ ఏమీ లేదనీ, అందరూ మఠంలోకి ప్రవేశించవచ్చునని తాము చెప్పామని మేనేజర్ వెల్లడించారు.

పూజానంతరం మా గౌరవపతి పూజాక్షతలు ఇవ్వబోగా శ్రీ ఈరన్న తీసుకోలేదని కూడా శ్రీ రంగనాథరావు చెప్పారు.

మఠంలో ఈరోజు వెళ్లదలచిన కొందరు హరిజనులను ఈ ప్రతినిధి ప్రశ్నించగా వారు గతంలో అనేక పర్యాయాలు మఠంలో ప్రవేశించామని చెప్పారు.

కాంగ్రెస్ వారి ప్రచారం సరికాదు: పి వి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 14: "ఇందిరాకాంగ్రెసు రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటులో మా సహకారం ఇవ్వడానికి మేము సిద్ధంగానే ఉన్నాము. ఎంతవరకు కలిసి వస్తారో చేసి చూద్దాము" అని మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్రంలో ఇందిరాకాంగ్రెసు వ్యవస్థ కార్యవర్గం ఏర్పాటును గూర్చి పత్రికలవారు అడిగా చెప్పారు.

రెండు కాంగ్రెసుల కలయికను గూర్చి కాంగ్రెసువారు ఐక్యత విఫలం గావడానికి చేస్తున్న ప్రచారం సరిగాదన్నారు. ఇందిరా కాంగ్రెసు పార్టీ చైర్మన్ పదవికి రాజీనామా ఇవ్వడానికి శ్రీమతి ఇందిరాగాంధి సిద్ధపడ్డారనీ, లోక్‌సభ, రాజ్యసభ ఇందిరాకాంగ్రెసు పార్టీ నాయకత్వం ఏదో ఒకటి ఇప్పుడే ఇస్తామని వారు కోరడం వల్ల చిక్కు ఏర్పడిందన్నారు. ఒక వంక అంతర్ ప్రజాస్వామ్యం కావాలంటూ అది ఎవరికి ఇస్తారో ఇప్పుడే చెప్పమనడానికి ఏవిధంగా సాంతన ఉన్నదన్నారు. రెండు కాంగ్రెసులూ కలిశాక ఇందిరాకాంగ్రెసు పేరే ఉండాలని ఆమె అప్పుదనడం అవసర్యమనీ, ఆమె ఉన్నదే అసలైన కాంగ్రెసు అని పొందట నుంచి అంటూనే ఉన్నామన్నారు.

ఈ రాయబారాలు అదిమంచి తుదివరకు తాము ఉన్నామనీ, అయిపోయిందనే అనుకున్నామనీ, కాని అది చివరకు ఎందువల్లనో జెడిసిపోయినదన్నారు. ఇక మళ్లీ చర్చలు జరుగుతుందా అనగా ఇప్పుడు ఏమీ చెప్పలేమన్నారు. రాయబారాల్లో ఏ స్థాయిల్లోను శాసనసభ పక్ష నాయకత్వాల మాట రాలేదనీ, వ్యవస్థా నిర్మాణం సంగతే ప్రస్తావించబడిన దన్నారు. కాంగ్రెసు వారు శాసనసభ్యులు చాలా రాష్ట్రాలలో ఇందిరాకాంగ్రెసులోనే ఉన్నారనీ, ఇక మిగిలిపోయిన వారిసంఖ్య చాలా స్వల్పమన్నారు.

వెంగళరావువ్యాఖ్య

ఐక్యతా రాయబారాలు విఫలం గావడం విచారకరం అని మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రెండు కాంగ్రెసుల కలయిక సంభావనల వైఫల్యాన్ని గూర్చి చెప్పారు. అంతకుమించి ఆయన చెప్పనిరాకరించారు.

కాంగ్రెస్ అధిష్టాన వర్గం విభ్రాంతి

న్యూఢిల్లీ, మార్చి 14: ఉభయ కాంగ్రెస్‌లూసమైక్యమైతే పదవులెలాపంచుకోవాలనే విషయంలో వచ్చిన అభిప్రాయభేదాలవల్ల సమైక్యతా చర్చలు విఫలమైనాయని ఇందిరా కాంగ్రెస్ చేసిన ఆరోపణల్ను కాంగ్రెస్ అధిష్ట వర్గం తన విభ్రాంతిని వ్యక్తం చేసింది.

పదవుల పంపకం విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు ఇంతకుముందు ఏ సూత్రాల విషయంలో ఇందిరా కాంగ్రెస్ అమోద

తేది 12-3-79 న మీర్‌జాపూరులోయందు జరిగిన మిని డార్బీ ఫలితములు

మొదటి బహుమతి: రు. 20,000 N 805299 రెండవ బహుమతి: రు. 10,000 O 274202

మూడవ బహుమతి: (5) రు. 3,000 ఒక్కొక్కటి.
L 860577 M 690920 N 228457 O 751508 P 503607

నాలుగవ బహుమతి: రు. 100 ఒక్కొక్కటి.
L 299517 M 184031 284031 384031 484031 584031 N 122244 222244 322244 622244 O 163543 263543 363543 463543 663543 763543 P 105278 205278 505278 805278 722244

అయిదవ బహుమతి: రు. 25 ఒక్కొక్కటి.
L 108631 308631 508631 608631 808631 230189 330189 430189 630189 730189 830189 M 129737 229737 329737 429737 729737 829737 109181 209181 409181 509181 609181 809181 N 138131 238131 338131 438131 738131 838131 110516 210516 410516 510516 610516 710516 810516 O 162156 262156 362156 462156 862156 245552 345552 445552 545552 P 105481 205481 505481 805481 181040 781040

కన్సోలేషన్ బహుమతి: (2) రు. 50 ఒక్కొక్కటి. N 805298 805300

గమనిక: విజేతలు నెంబర్లను ఆఫరుసారిగా ఆఫీషియల్ గజట్‌యందు తనిఖీ చేసుకొనవలెను.

మరునటి మిని డార్బీ తేదీ 22-3-79 న జలోన్ (ఒరై) నందు జరుగును]

ఆంధ్ర సచిత్ర వారపత్రిక మీరు చదివారా?

యజమానులారా!

మీకు నచ్చిన పథకాన్ని ఎంచుకోండి.

- గ్రూప్ గ్రాట్యూటీ జీవిత బీమా పథకము
- తిరిగి ప్రారంభించుకోగల ఒక సంవత్సరపు గ్రూప్ టర్మ్ అష్యూరెన్స్ పథకము
- గ్రూప్ సూపరేన్యుయేషన్ పథకము

మీరు పొందే లాభాల్ని గుర్తు పెట్టుకోండి.

- అమూల్యమైన పన్ను లాభాలు
- తక్కువ వ్రాత పని
- ఉచిత సాంకేతిక, చట్టపరమైన సలహాలు
- అధికమైన ఉత్పత్తి
- ఉద్యోగులకు మీపట్ల సదభిప్రాయం

అధికోత్పత్తి తద్వారా పోటీతత్వంతో కూడిన వ్యాపారం నిర్వహించుకోవాలనుకునే యజమానులు తమ ఉద్యోగుల కోసం ఏ ఒకటో లేక సాధారణంగా మూడు పథకాలలోనో బీమా చేస్తున్నారు. తమ జీవితాలకు బీమా ద్వారా ఆర్థిక రక్షణ వరదవ్వడం, బీమాతో ఉద్యోగులు అధికమైన పనితనంతో మని చేస్తారు.

కాలంలో ఉద్యోగస్తునికు అకాలమరణం సంభవించిన సందర్భానికి రక్షణగా అతితక్కువ వ్యయంతో ఉద్యోగులకు జీవితబీమా ద్వారా భద్రత కల్పించడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టబడింది. ఉద్యోగుల డిపాజిట్లతో సంబంధం పరచిన బీమా పథకానికి మారుగా ఆదర్శమైన పథకం ఇది.

మీకోసమే 3 పథకాలు:

గ్రూప్ గ్రాట్యూటీ జీవిత బీమా పథకము:

ఈ పథకం కార్మికుల పక్షాన యజమాని యొక్క పాత్ర అవగా లయదిలిటీ కోసం మొత్తాన్ని సేకరించడమే గాకుండా, అమూల్యమైన, అధిక తరగతి జీవితబీమా రక్షణనిస్తుంది.

గ్రూప్ సూపరేన్యుయేషన్ పథకము:

ఈ కొత్త తరహా పథకం యజమానులకు ఎంతో లాభసాటి అయినది. తమ ఉద్యోగులు రిటైరయిన తర్వాత ప్రతి నెలా పింఛను మూలంగా ఆర్థిక రక్షణ కల్పించడానికి అనువుగా ఈ పథకం ప్రవేశపెట్టబడింది.

తిరిగి ప్రారంభించుకోగల - ఒక సంవత్సరపు గ్రూప్ టర్మ్ అష్యూరెన్స్ పథకము:

తక్కువ వ్యయంతో ఉద్యోగం చేస్తున్న వారికి వర్తించేలా ఈ పథకం రూపొందించబడింది.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

జనరల్ రిజర్వ్ ఇంజనీర్ ఫోర్స్

వార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్

(పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అండ్ సప్లయింగ్ సర్వీసెస్‌లో గంది)

ప్రకటన నెం. 1/79

జనరల్ రిజర్వ్ ఇంజనీర్ ఫోర్స్‌లో ఈ క్రింది ఖాళీలు పూర్తిచేయవలసివున్నవి. జీతపు స్కేలు, పదోన్నతి, అర్హతలు, అనుభవం, రిజర్వ్‌చేయబడినవి మరియు రిజర్వ్ చేయబడిన ఖాళీల వివరములు ఈ క్రింద ప్రతిపాది కెదురుగా పొందుపరచబడినవి:—

1. ఉద్యోగములు: మోటారింజిన్ మెకానిక్ లిలర్ గ్రేడు I: రిజర్వ్‌చేయబడినవి 18, షెడ్యూల్ కులంకు 27, షెడ్యూల్‌తెగలకు 12, మాజీ సైనికుద్యోగులకు 7, రిజర్వ్‌చేయబడినవి. జీతపు స్కేలు: రూ. 550—20—650—25—750. పదోన్నతి పరిమితి: 40 సం.లు. అర్హతలు అండ్ అనుభవం: సివిల్ ఇంజనీర్ గ్రాడ్యుయేట్లు లేదా సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందియుండి పి. డబ్ల్యు. డి. లేదా ఇతర ప్రభుత్వ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్లు లేదా ప్రభుత్వ గుర్తింపుగల సంస్థలలో 3 సం.లు అనుభవం పొందియుండవలెను.

2. మోటారింజిన్ మెకానిక్ లిలర్ గ్రేడు II:— రిజర్వ్ చేయబడినవి 73, షెడ్యూల్ కులంవారికి 50, షె. తెగలకు 29, మాజీ సైనికుద్యోగులకు 15, రిజర్వ్ చేయబడినవి. జీతపు స్కేలు:— రూ. 425—15—500—ఇబి—15—560—20—700. పదోన్నతి పరిమితి: 35 సం. లు. అర్హతలు అండ్ అనుభవం: గుర్తింపబడిన సంస్థల నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందియుండి పి. డబ్ల్యు. డి., ఇతర ప్రభుత్వ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్లు లేదా ప్రభుత్వ గుర్తింపునున్న సంస్థలలో ఒక సం. అనుభవం గల్గి వుండవలెను.

3. మోటారింజిన్ మెకానిక్ ఎం గ్రేడు II:— రిజర్వ్‌చేయబడినవి 7, షె. కులంకు— 5, షె. తెగలకు 4, మాజీ సైనికుద్యోగులకు 3 రిజర్వ్ చేయబడినవి. జీతపుస్కేలు:— రూ. 550—20—650—25—750. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం:— ఎలక్ట్రికల్ / మెకానికల్ ఇంజనీరింగ్‌లో గుర్తింపబడిన డిగ్రీ లేదా ఎలక్ట్రికల్/ మెకానికల్ ఇంజనీరింగ్‌లో గుర్తింపబడిన డిప్లొమా పొందియుండి ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ పనుల నిర్వహణలో 3 సం. ల అనుభవం గల్గివుండవలెను.

4. మోటారింజిన్ ఇ. ఎం. గ్రేడు II:— షె. కులంకు 9, షె. తెగలకు 8, మాజీ సైనికోద్యోగులకు 4, రిజర్వ్ చేయబడినవి. పదోన్నతి పరిమితి: 35 సం.లు. అర్హత మరియు అనుభవం: ఎలక్ట్రికల్ / మెకానికల్ ఇంజనీరింగ్‌లో గుర్తింపబడిన డిప్లొమా పొందివుండి, ముఖ్యంగా వర్క్‌షాపు లేదా ఇంజనీర్ ప్లాంట్ యూనిట్‌లో ఒక సం.పు అనుభవం గల్గివుండవలెను.

5. సబ్ పోవర్ సీర్స్:— రిజర్వ్ చేయబడినవి 91, షె. కులంకు 68, షె. తెగలకు 41, మాజీ సైనికుద్యోగులకు 16, రిజర్వ్ చేయబడినవి. జీతపుస్కేలు:— రూ. 260—8—300—ఇబి—8—340—10—380—ఇబి—10—430. పదోన్నతి పరిమితి: 35 సం. లు. అర్హతలు మరియు అనుభవం:— మెట్రిక్యులేట్స్ అయివుండి ఐ. టి. ఐ. / ఐ.టి.సి. నుండి పోవర్ సీర్స్ పరి ఫికేటు లేదా సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా లేదా మెట్రిక్యులేట్సు అయివుండి ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్‌లో 3 సం. ల అనుభవం పొందియుండవలెను.

6. స్టెనోగ్రాఫర్:— రిజర్వ్ చేయబడినవి 13, షె. కులంకు 7, షె. తెగలకు 3, మాజీ సైనికుద్యోగులకు 2 రిజర్వ్ చేయబడినవి. జీతపుస్కేలు:— రు. 330—10—380—ఇబి—12—500—ఇబి—15—560. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం:— మెట్రిక్యులేషన్ లేదా తత్సమానమైనది. షార్ట్‌హాండ్‌లో నిమిషమున 80 పదాలు మరియు టైపింగ్‌లో 35 పదాల స్పీడ్ గల్గి వుండవలెను.

7. క్లర్క్ అప్పర్ డివిజన్:— షె. కులంకు 11, షె. తెగలకు 16, మాజీ సైనికుద్యోగులకు 2 రిజర్వ్‌చేయబడినవి. జీతపుస్కేలు:— రూ. 330—10—380—ఇబి—12—500—ఇబి—15—560. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం: గుర్తింపబడిన యూనివర్శిటీనుండి గ్రాడ్యుయేట్లు అయివుండవలెను. నిమిషమునకు 30 పదములు టైపు చేయగల్గి వుండవలెను. లేదా మాజీ— జె. సి. ఒ. క్లర్క్‌లై వుండవలెను.

8. క్లర్క్ లోయర్ డివిజన్:— షె. కులంకు 21, షె. తెగలకు 22, మాజీ సైనికుద్యోగులకు 12 రిజర్వ్‌చేయబడినవి. జీతపుస్కేలు:— రూ. 260—6—290—ఇబి—6—326—8—366—ఇబి—8—390—10—400. పదోన్నతి పరిమితి: 35 సం. లు. అర్హతలు మరియు అనుభవం:— మెట్రిక్యులేషన్ లేదా తత్సమానమైనది పాసైవుండి టైపు రైటింగ్ నిమిషానికి 30 పదాలు టైప్‌చేయగల స్పీడ్ గల్గివుండవలెను. లేదా మాజీ / ఎస్.సి.ఒ. క్లర్క్‌లై వుండవలెను.

9. బ్లాక్‌స్మిత్: రిజర్వ్ చేయబడినవి. 32, షె. కులంకు 8, షె. తెగలకు 4, మాజీ సైనికుద్యోగులకు 5 రిజర్వ్‌చేయబడినవి. జీతపు స్కేలు:— రూ. 210—4—226—ఇబి—4—250—ఇబి—5—290. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం:— రాష్ట్ర ప్రభుత్వ ఐ. టి. సి. లేదా ఐ. టి. ఐ. నుండి బ్లాక్‌స్మిత్ పర్టిఫికేటు పొందివుండవలెను. లేదా మాజీ / ఆర్మీ ట్రేడ్స్‌మెన్ అయివుండవలెను.

10. కంప్రెసర్ డ్రైవర్:— రిజర్వ్ చేయబడినవి 54, షె. కులంకు 16, షె. తెగలకు 7, మాజీ— సైనికుద్యోగులకు 8 రిజర్వ్‌చేయబడినవి. జీతపుస్కేలు:— రు. 210—4—226—ఇబి—4—250—ఇబి—5—290. పదోన్నతి పరిమితి: 40 సం.లు. అర్హతలు మరియు అనుభవం:— అక్షరజ్ఞానం కల్గి, ఇంజన్ డ్రైవింగ్‌లో 3 సం. ల అనుభవం, ఈ ట్రేడ్‌లో ప్రత్యక్ష పరీక్ష లేదా ప్రయత్నం చేయడం ద్వారా ప్రత్యక్షానుభవం గల్గివుండవలెను. లేదా మాజీ—ఆర్మీ ట్రేడ్స్‌మెన్ అయి వుండవలెను.

11. రోడ్ రోలర్ డ్రైవర్:— రిజర్వ్ చేయబడినవి 39, షె. కులంకు 9, షె. తెగలకు 4, మాజీ సైనికుద్యోగులకు 5, రిజర్వ్ చేయబడినవి. జీతపు స్కేలు:— రు. 210—4—226—ఇబి—4—250—ఇబి—5—290. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం:— అక్షరజ్ఞానం కల్గి, ఇంజన్ డ్రైవింగ్‌లో 3 సం. ల అనుభవం ఈ పుక్తిలో ప్రత్యక్షంగా టెస్ట్‌లు లేదా ప్రయత్నాల ద్వారా ప్రత్యక్షానుభవం గల్గివుండవలెను. లేదా మాజీ—ఆర్మీ ట్రేడ్స్‌మెన్ అయివుండవలెను.

12. డ్రైవర్ మెకానికల్ ఎక్విప్‌మెంట్:— రిజర్వ్ చేయబడినవి 37, షె. కులంకు 10, షె. తెగకు 5, మాజీ సైనికుద్యోగులకు 6 రిజర్వ్‌చేయబడినవి. జీతపుస్కేలు:— రు. 320—6—326—8—390—10—400. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం:— ఎం. టి. / డి. పి. ఆర్. భారీ మరియు తేలికపాటి వాహనములకొరకు సివిల్ డ్రైవింగ్ లైసెన్సు గల్గి వుండవలెను. 50 బి. హెచ్. పి. గల ఆటోమోబైల్ ఇంజిన్లను నడుపుటలో 3 సం. అనుభవంగల్గి వుండవలెను. లేదా ఇ.ఇ.ఎం. ట్రేడ్‌కు చెందిన మాజీ— సైనికుద్యోగులు లేదా టి. సి. ఎం. లేదా పి.టి.ఇ. కోర్సులో అర్హత పొందియున్న వ్యక్తులు అయివుండవలెను.

13. ఇంజనీర్ ఎక్విప్‌మెంట్ మెకానిక్:— షె. కులంవారికి 9, షె. తెగకు 9. రిజర్వ్ చేయబడినవి. జీతపుస్కేలు: రు., 380—12—500—ఇబి—15—560. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం: ఐ.సి.— ఇంజన్ / స్టీమ్ మెకానిక్ అయినను, లేదా ఐ. టి. సి./ ఐ. టి. ఐ. చే జారీచేయబడిన మెకానిక్ మోటార్ సర్టిఫికేటు మరియు వాహనంపై లేదా ప్లాంట్‌వర్క్‌షాపులో 4 నుండి 5 సం. ల అనుభవంగల్గి వుండవలెను లేదా మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఆటోమోబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందివుండవలెను లేదా దీని సమాన హోదాకు ఆర్మీ ట్రేడ్స్‌మెన్ అయి వుండవలెను.

14. ఆపరేటర్ ఎస్కవేటింగ్ మెషినరీ:— రిజర్వ్ చేయబడినవి 42, షె. కులంకు 11, షె. తెగకు 5, మాజీ సైనికుద్యోగులు 6 రిజర్వ్‌చేయబడినవి. జీతపుస్కేలు: రు. 260—6—326—ఇబి—8—350. పదోన్నతి పరిమితి: 40 సం.లు. అర్హతలు మరియు అనుభవం: హెచ్. టి. వాహనములకు సివిల్ డ్రైవింగ్ లైసెన్సు, 3 సం. ల అనుభవం పొందియుండవలెను. లేదా దీనికి సమానమైన ట్రేడ్‌లో మాజీ— ఆర్మీ ట్రేడ్స్‌మెన్ అయివుండవలెను.

15. వెహికల్ మెకానిక్:— షె. కులంకు 16, షె. తెగకు 12, మాజీ సైనికుద్యోగులకు 4 రిజర్వ్‌చేయబడినవి. జీతపుస్కేలు:— రు. 260—6—326—ఇబి—8—350. పదోన్నతి పరిమితి: 40 సం. లు. అర్హతలు మరియు అనుభవం: రాష్ట్ర ప్రభుత్వ ఐ. టి. సి./ ఐ. టి. ఐ. నుండి మెకానిక్ మోటార్ సర్టిఫికేటు, ఒక సం. అనుభవం గల్గి వుండవలెను. లేదా వెహికల్/ మెకానిక్ యొక్క ఆర్మీ ట్రేడ్స్‌మెన్ అయి వుండవలెను.

16. పైరోజన్ ఆపరేటర్:— రిజర్వ్ చేయబడినవి 32, షె. కులంకు 10, షె. తెగకు 5, మాజీ— సైనికుద్యోగులకు 5 రిజర్వ్‌చేయబడినవి. జీతపుస్కేలు:— రూ. 260—6—326—ఇబి—8—350. పదోన్నతి పరిమితి: 40 సం.లు. అర్హతలు మరియు అనుభవం:— ఐ. టి. సి. లేదా రాష్ట్ర ఐ.టి.ఐ. నుండి సైడ్ వెల్డర్ ఆపరేటర్ సర్టిఫికేటు తోపాటు 1 (ఒక) సంవత్సరపు అనుభవంగల్గివుండవలెను. లేదా ఇ.ఆర్. ఎల్. ట్రేడ్‌కు సంబంధించి మాజీ—సైనికుద్యోగులు అయి వుండవలెను.

గమనిక:— 1. పైనిచ్చబడిన ఖాళీలు పూర్తిగా మాత్రమే. 2. జి.ఆర్. ఇ. ఎస్. కులానికి చెందిన అభ్యర్థులు ఎక్కువగావున్న పక్షాన మాజీసైనికుద్యోగులకు మరియు మాజీ—ఆర్మీ వ్యక్తులకు నియామనంత్రతాకాలం పదోన్నతి పరిమితిలో వడలింపు మరియు ప్రాముఖ్యత ఇవ్వబడును. 3. ఉద్యోగాలు తాత్కాలికమైనవే. కాని కొనసాగబడవచ్చును. 4. ఈ క్రింది కనిష్ఠ ఆరోగ్య ప్రమాణాలు కలిగి మరియు తుది వకటన తేదినాటికి 18 సం. వయసుగల్గివున్నవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

వియ్యం చిక్కుడు : అధిక పుష్టినిచ్చే సంకొత్త పంట

మార్కాపురం, మార్చి 14: [illegible] వియ్యం [illegible] ప్రక్కన [illegible] వియ్యం [illegible]

వియ్యం, చిక్కుడు (ఫ్రెంచ్ బీన్స్) అనే ఈ కాయగూర పేరుతో వివిధరకాలు కలిగిన ప్రత్యేక రకపు విత్తనాలు [illegible] ఇక్కడి రైతులకు పంపిణీ చేయబడుతోంది.

[illegible] ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ (ఎ.పి.డి.సి.) ఆధ్వర్యంలో [illegible] వియ్యం చిక్కుడు [illegible] ఇటీవల [illegible] పరిశోధనాలయం [illegible] ఈ పంట్లలోని స్థితిగతులపై ఇచ్చిన రిపోర్టుపై [illegible] పరిశోధనలు జరిపినట్లు.

మా పరిశీలించినదాని ప్రకారం ఈ వియ్యం చిక్కుడును మనమెప్పుడూ [illegible] ఆకులతోనూ, పలుచలు [illegible] పండించినట్లయితే అధిక [illegible] ఉంది.

వియ్యం చిక్కుడు [illegible] పశ్చిమ ఖమ్మంలో [illegible] ఆకులతోనే [illegible] పెరుగుతోంది.

[illegible] ఇవి [illegible] ఇండోనేషియా, ఫిలిప్పైన్స్‌లో [illegible] ఇవి పండుతోంది.

[illegible] పోషక విలువలు పెరిగే ఈ చిక్కుడు పర్యావరణాన్ని పెంపొందిస్తుంది.

వియ్యం చిక్కుడులోని పోషకతత్వాలు ఎక్కువగా. గింజలో 14 నుండి 20 శాతం వరకు ప్రోటీన్ ఉంటుంది. కార్బొహైడ్రేట్లు, విటమిన్లు, థియామిన్, రిబోఫ్లేవిన్, నియాసిన్ కూడా విశేషంగా ఉంటాయి.

పండుకూరగా ఇది కూడా ఆదరణకు నోచుకుంటున్నది. ఎండిన గింజలను వండుకోవచ్చు. లేత ఆకులను కూడా తినవచ్చు. కాండం పశువుల మేతగా ఉపయోగిస్తుంది.

రాష్ట్రంలో చిన్ననీటి వనరుల అభివృద్ధి: మంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 14: "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల సంస్థ వివిధ జిల్లాలలో 42 ఎత్తి పోత పారుదల పథకాలను చేపట్టింది. ఈ ఎత్తి పోత పారుదల పథకాలకు దాదాపు రూ. 593 లక్షలు అవుతుందని అంచనా వేశారు. ఇవి పూర్తి అయితే 48,000 హెక్టార్లకు పారుదల లభించగలదు అని చిన్న నీటివనరుల మంత్రి పి. దాస్ నిన్న శాసనసభలో చెప్పారు.

సంస్థ, 42 ఎత్తిపోత పారుదల పథకాలలోను, 13 పథకాలను ఇప్పటికే ప్రారంభించింది. ఇందుమూలంగా కరీఫ్ కాలంలో దాదాపు 8,435 హెక్టార్లకు, రబీకాలంలో 7,780 హెక్టార్లకు పారుదల లభించింది.

1978—79 లో 53 వేల హెక్టార్లకు పారుదలకలిగించే టందుకై 1978—79 లో 80 ఎత్తిపోత పథకాలను చేపటా లని తాత్కాలికంగా సంకల్పించాం.

17,200 హెక్టార్లకు నీటిని సమకూర్చేందుకు 487 గొట్టపు బావుల త్రవ్వకాన్ని సంస్థ చేపట్టింది. దుర్భిక్ష పీడిత ప్రాంత కార్యక్రమం, పంచాయతీరాజ్య త్రాగు నీటి బావుల కార్యక్రమంతో చేర్చుకొని 1978—79 లో 670 గొట్టపు బావుల త్రవ్వకాన్ని చేపటాలని తాత్కాలికంగా సంకల్పించాము. ఇందుమూలంగా 20,225 హెక్టార్లు సాగులోనికి రాగలవు.

'25 ఎకరాలు అంతకంటే తక్కువ ఆయకటు వున్న చిన్న వనర్ల పునరుద్ధరణ బాధ్యత పంచాయతీరాజ్ శాఖపై వుంది. మన రాష్ట్రంలో 1978—79 లో 34,596 పునరుద్ధరించబడని చిన్న వనరు వుండేవి. వీటి మొత్తం ఆయకటు 4.81 లక్షల ఎకరాలు, వీటిని బాగు చేయడానికి 34 కోట్లు అవసరమవుతుంది.

దీనికోసం 1978—79 లో 15 లక్షలు సమకూర్చాం. ఈ మొత్తంతో 107 చిన్న వనర్లను బాగుపరిచి 868 హెక్టార్లను సాగు క్రిందికి తీసుకొని రావడానికి వీలుంటుంది.

1979—80 వార్షిక ప్రణాళికలో చిన్న పారుదల కార్యక్రమాలకు రూ. 12.84 లక్షల పెటు బడిఅవసరమవుతుందని సూచించబడింది. ఈ మొత్తంతో 64 చిన్న వనర్లను బాగుచేసి మొత్తంమీద 514 హెక్టార్లను సాగులోనికి తీసుకొని రావడానికి వీలవుతుంది.

చిన్ని పారుదల పథకాలను పకాలంలోను సక్రమంగాను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నది. సాధ్యమైనంత పాలాన్ని సాగులోనికి తీసుకొని రావాలనే లక్ష్యంతో కేంద్రంనుండి ఆర్థికసహాయాన్ని పొందడానికి చేయవలసిన ప్రయత్నమంతా చేస్తున్నది. అంతేకాక, ఉపరితల జలాలను, భూగర్భ జలాలను కూడ పూర్తిగా వినియోగంలోనికి తీసుకొని వచ్చేందుకు భూగర్భ జలాల శాఖ, రాష్ట్ర నీటి పారుదలఅభివృద్ధి సంస్థ సమన్వయకృషి సాగిస్తున్నాయి."

ఉపగ్రహ ప్రయోగం

బెంగుళూరు, మార్చి 14: భారతదేశపు రెండవ ఉపగ్రహం వచ్చే 2 నెలలలో రష్యా నుంచి ప్రయోగించబడగలదని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఉపగ్రహ కేంద్రపు డైరెక్టర్ డా. రావు వెల్లడించారు.

ప్రాంతం	ఎత్తు (సెం.మీ.)	బరువు (కేజీలు)	వాలి (సెం.మీ.)
ఉత్తర ఇండియా:	162.5	52	79—84
దక్షిణ/పశ్చిమ/తూర్పు ఇండియా:	155	50	76—80
హిల్లి ప్రాంతాలు:	147	47.5	76—81

5. షె. కులం / తెగలవారికి రాయితీలు:— i) 5 సం. ల మేరకు వయోపరిధిలో సడలింపు. ii) రాయి పోను ప్రయాణానికి రైలు (II తరగతి స్లీపింగ్) / బస్ ఛార్జీలు. iii) ఇంటర్వ్యూ సమయంలో కొన్ని స్థానాలలో సడలింపులు iv) వరుస నెం. 1 (16), 2 (6) 4 (2) 5 (16), 6 (2), 10 (3), 12 (1), 13 (2) 14 (1) మరియు 15 (4) లోని ఉద్యోగాలలో. మూడవ నెం. పు నియామకానికై కేటాయించబడినవి కూడా చేరి వున్నాయి. కనుక, షె. తెగలవారికై రిజర్వ్‌చేయబడిన ఖాళీలకు షె. కులంవారు కూడను దరఖాస్తు చేయవచ్చును. అదేవిధంగా షె. తెగలవారు కూడ చేయవచ్చును. 6. ఇంటర్వ్యూ మరియు ట్రేడ్ టెస్ట్ పూనాలోని కాకాండ పథన్‌కోట్ మరియు తేజపూర్‌లలో కూడా జరుగును. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఇంటర్వ్యూ / టెస్ట్ కొరకు తమ కిష్టమైన ప్రదేశాన్నితెలియపర్చవలెను. 7. పై ఖాళీలలో షె. కులం మరియు షె. తెగలకై తదుపరి నం.రాలకై ఉద్దేశించబడి రిజర్వ్‌చేయబడిన ఖాళీలు కూడ చేరి వున్నాయి. ప్రత్యేక పరతులు:— అభ్యర్థులు ఆర్మీ పట్టం మరియు సెంట్రల్ సివిల్ పరీక్షను కండక్ట్ రూల్స్ 1950 క్రింద క్రమ శిక్షణను పాటించుటకును, యూనిఫారంధరించుటకు ధరించి బోర్డర్ మిలియాలో సేవ చేయుటకు లోబడి వుండవలెను. కొన్నిప్రాంతాలలో పనిచేస్తున్నప్పుడు ప్రత్యేక కాంపెన్సేటరీఅలవెన్సు, పై జీతం జీనికోకు 30 శాతం నుండి 35 శాతంవరకు కనిష్టంగా రు. 50 మరియు గరిష్టంగా రు. 200 లకు లోబడి ఇవ్వబడును. ఐతే ఇది వెలకు రు. 196 జీతపు జీనికోగల క్యాటగిరీలకు వర్తించదు. స్టాటిక్ యూనిట్లకు నియమించబడినవుడు మినహా, మిగతా అన్ని పోస్టులో భోజన మరియు ఉచిత నివాసవసతి కల్పించబడును. ఈ పోస్ట్‌లో మొదట్లో మూడు సం. ల కాలంపాటు పని చేయవలసి వుంటుంది. అయితే ఇది పరస్పర ఇష్టాపుసారం పొడిగించబడవచ్చు. ఇతర కొరకార్యాలు:— కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి అనుమతించు విధంగా ఉచిత వైద్యవసతి, లీవ్, గాయాలైనవుడు పదుపాయాలు, గ్రాట్యుటీ, లీవ్ ట్రావెల్ కన్సెషన్, పిల్లల విద్య, అలవెన్సులు, ప్రావిడెంట్ ఫండ్, గ్రూప్ ఇన్సూరెన్సు మరియు ఇతర రాయితీలు ఉండును.

దరఖాస్తు చేయవలసిన విధానం:— అర్హతలగల అభ్యర్థులు తెల్ల కాగితంపై దరఖాస్తులలో (ఎ) దరఖాస్తు చేస్తున్న ఉద్యోగం పేరు. (బి) పేరు. (సి) తండ్రిపేరు. (డి) చిరునామా. (ఇ) వయసు మరియు పుట్టిన తేది. (ఎఫ్) ఎత్తు, బరువు మరియు వాలి కొలతలు. (జి) సాధారణ విద్య మరియు సాంకేతిక విద్యార్హతలు (పాసైన సం. ము తెలుపవలెను) (హెచ్) అర్హత నిర్బంధ పరీక్ష పాసైన తరువాత పొందిన అనుభవం, యజమాని పేరు, నిర్వహించిన ఉద్యోగం, ఉద్యోగ కాలం (తేదీ తెల్పవలెను.) వడలిచేయుటకుగల కారణముల వివరములు తెల్పవలెను, కులం (షె. కులం/ షె. తెగ) వివరములను తెల్పుతూ అర్హతల మరియు అనుభవ పరంగా సర్టిఫికేట్ల నకళ్ళు (ఒరిజినల్స్‌ను ఇంటర్వ్యూకు పిలిచినపుడు మాత్రమే దాఖలుపర్చవలెను.)ను జతచేర్చి దరఖాస్తులను పంపవలెను. ఎస్. సి. / ఎస్. టి. అభ్యర్థులు తగిన అభిప్రాయంతో నిర్ణీత ప్రొఫార్మంపరను కులపు సర్టిఫికేటు యొక్క కాపీని పంపవలెను. ఈ ప్రకటన యొక్క సంక్షిప్తను ఉదహరించి దరఖాస్తును కమాండర్, జి. ఆర్. ఇ. ఎస్. సెంటర్, డిగి కేంప్, పూనే— 411015 వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ లగాయతు 15 రోజులలోగా పంపవలెను, అసంపూర్తి / అలస్యంగా చేరు దరఖాస్తులు తిరస్కరించబడును. అర్హతైన అభ్యర్థులను (ఖాళీని బట్టి చేయుటకు అవసరమైన సంఖ్య కంటే మరిమాలు 3 లేక 4 రెట్లు) లాంటర్వ్యూనకు పిలువబడుదురు. దరఖాస్తుదారుల యొక్క విద్య మరియు అనుభవములో యోగ్యత ఆధారంగా అభ్యర్థులు ట్రేడు పరీక్షకు, మరియు ఇంటర్వ్యూకు పిలువబడుదురు. అభ్యర్థుల నుండి ఉత్తర ప్రత్యుత్తరములు ఎట్టిపరిస్థితులయందును జరుపబడవు.

davp 700(43)/78

46 మంది మట్కా జూదగాళ్ల అరెస్టు

గుంతకల్, మార్చి 14: గుంతకల్, గుత్తి, పామిడి, తాడిపత్రి, రాయదుర్గం, ఉరవకొండ ప్రాంతాలలో గుంతకల్ డిప్యూటీ పోలీసు మాజరిస్ట్రేటు డి. వి. కృష్ణంరాజు పర్యవేక్షణలో పోలీసులు మట్కా జూదగృహాలపై ఇటీవల దాడులు జరిపారు. ఈ సందర్భంగా 46 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రు. 811.57 పైసలు స్వాధీనం చేసుకొన్నారు. (స్వ. వి.)

ప్రకటన

పెద్దకొడమగండ్ల (కర్నూలు జిల్లా) లో ఆంధ్రపత్రిక, ఆంధ్ర పత్రికా వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ వాగేళ్ళ వాగ్భూషణ్ వారిని 15—3—79 వ తేదీ నుండి మా న్యూస్‌వెండరుగా నియమించబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఏజెంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు బుకింగ్‌కు పంపించుటకు ఏజెంట్లు కావలెను. కమీషన్ 40%.
N. S. SUBRAMANIAN
38, South usman Road, T. Nagar, Madras. 600017

డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు, మదనపల్లె.

O. S. No. 809/78

వాది :—బాగేపల్లి శివరామిరెడ్డి.
ప్రతివాదులు :—1. పి. వెంకట రెడ్డి, 2. పి. ఎస్. నూర్యనారాయణరెడ్డి.

నోటీసు

పైదావాలో వాదికి ప్రతివాది యివ్వవలసిన బాకీకిగాను మొత్తము రాబట్టుకొనుటకు దావాదాఖలుచేసి 16—4—1979 తేదీ వాయిదాయున్నది. కాన ఆ రోజు మీరు 11 గంటలకు పైకోర్టులో హాజరై, అక్షేపణ లేమన్న వున్నచోదం తెలుపుకొన వలయును. లేయెడల ఎక్‌పార్టీగా తీర్మానించబడును.

(సం) పి. తిమ్మారెడ్డి,
వాది తరపు అడ్వొకేటు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
5-9-194, చిరాగ్ అలీ లేన్,
హైదరాబాదు-500001

మెసర్స్. బాంబే టైర్ రీ టేడింగ్ ఇండస్ట్రీస్ 12/421, కోట స్ట్రీటు, ప్రొద్దుటూరు, కడపజిల్లా (ప్రొ: శ్రీ పి. రాజారెడ్డి) వారికి చెందిన విలువైన ఫ్యాక్టరీ మినహా నిరంగం టైర్ రీ టేడింగ్, కెపాసిటీ—లోపాలు 4 టైయిర్లు.

1951 స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టము సెక్షన్ 29 క్రింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ 5—9—194, చిరాగ్ అలీలేన్, హైదరాబాదు—500001. వారిచే.

అమ్మకము

పై పేరుగల ఫ్యాక్టరీ యొక్క అన్నిరకాల "ఎక్కడ ఎలావున్నవిలలో" అను పద్ధతిపై అమ్మకమునకు మా పెట్టబడుతున్నవి. ఆసక్తిగల కొనుగోలు దారులందర

TELECOMMUNICATIONS ANDHRA PRADESH
బహుజన హితాయ బహుజన సుఖాయ

టెలి కాం స్టోర్సు రవాణా చేయుటకు టెండరు

ది. 1.5.79 నుండి ది 30.4.80 వరకు సర్కిల్ టెలిగ్రాఫ్స్ పోర్టుడిపో, సికింద్రాబాదునుండి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రదేశములకు టెలికాం స్టోర్సు, ఆర్. సి. సి. పోల్స్‌ను మోటార్ లారీల ద్వారా రవాణా చేయుటకు సీలు వేసిన టెండర్లు భారత రాష్ట్రపతి తరపున డైరక్టర్, టెలికమ్యూనికేషన్స్ (సి& ఎ) ఆంధ్రప్రదేశ్ వారిచే ది 30.3.79 సా. 3 గం. ల వరకు అందుకొనబడి అదేరోజు సా. 4 గం. లకు తెరువబడును.

టెండరు ఫారములు మరియు నియమ నిబంధనలకు రూ. 5 ను ఏదేని పోస్టాఫీసు/టెలిగ్రాఫ్ ఆఫీసులో చెల్లించి ఆ పై పొందిన రొక్కపు రసీదు (ఎ.సి.జి—67) ను దాఖలు పర్చి, ప్లానింగ్ బ్రాంచి, టెలి కాం, ఆంధ్రప్రదేశ్, సి.టి.ఒ. కాంపౌండ్, సికింద్రాబాదు—500003 నుండి పొందవచ్చును. టెండరు ఫారములకై దరఖాస్తులు ది. 29.3.79 సా. 5 గం. వరకు అంగీకరించబడును.

ఏ కారణముల తెలుపకుండగనే ఏదేని టెండరును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు జనరల్ మేనేజర్, టెలి కమ్యూనికేషన్స్ వారికి అధికారం గలదు.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్

(మెకానికల్ డివిజన్) దారుల్‌షిఫా, హైదరాబాద్, ఏ. పి.

No. 289/PRS/79 తేదీ: 8—3—79

టెండరు నోటీసు No. 3/DB/EEM/MCH/79

ఈ క్రింది పనులు చేయుటకై వ్యక్తి వర్కుషాపులు గల గుర్తింపబడిన సంస్థల నుండి, మరియు కంట్రాక్టర్లనుండి, స్పెషల్ ఆఫీసరు, మునిసిపల్ కార్పోరేషన్ వారి నిరునామాకు వ్రాసిన సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకముదారుని కార్యాలయం నందు తేదీ : 21—3—79 నాడు లేక అంతకుముందుగా మధ్యాహ్నము 3.00 గంటలకు అందుకొనబడును. టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 3—30 గంటలకు టెండరుదారులు, లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెకానికల్ వారిచే తెరువబడును.

ఆసక్తిగల కాంట్రాక్టర్లు టెండరు ఫారముల ఖరీదును స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, సిటీబ్రాంచి, పత్తర్‌ఘట్టి నందు ఎ—III—8 అను హెడ్ ఆఫ్ ఎకౌంటునకు జమకట్టి, చలానాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెకానికల్ వారికి వ్రాతమూలకమైన దరఖాస్తునకు జతపర్చి తేదీ: 17—3—79 న లేక అంతకుముందుగా పంపవలెను. టెండర్లు స్పష్టంగానూ, అర్థవంతంగానూ వ్రాయవలెను. అతితక్కువ టెండరునకు అంగీకరించుటకు స్పెషల్ ఆఫీసరు బద్ధులై వుండరు. టెండరు షెడ్యూళ్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెకానికల్ డివిజన్, ఎం. సి. హెచ్. వారియొక్క డ్రాయింగు బ్రాంచి నుండి తేదీ : 19—3—79 మొదలుకొని పొందవచ్చును.

నిర్ణీత ధరావత్తునకు చలానులలో లేని టెండర్లు అంగీకరింపబడవు.

వరుస నెంబరు.	పని పేరు.	ధరావత్తు రూ.	పని పూర్తికి గడువు.	టెండరు షెడ్యూలు ఖరీదు రూ.
1.	1964 మోడల్ మిల్క్ తయారు, నెం66158 హోట్ మిక్స్ ప్లాంటునకు మరామత్తు చేయుట.	250	15 రోజులు.	5—25.
2.	లారీలు, టెంపోలు, ట్రాక్టర్లు, అంబేసిడర్ కార్లు, జీపులు, మరియు పిక్‌అప్ వానుల యొక్క బ్యాటరీలను మంచి స్థితిలో నుంచుట.	3,300	—	5—25.
3.	టెంపోలు, ట్రాక్టర్లు, మరియు మినిమాట్ చేసులకు వివిధసైజులలో టైర్లు, మరియు ట్యూబులు సప్లయిచేయుట.	1,115	10 రోజులు.	5—25.

వి. వి. మల్లేశ్వర్,
బి. ఇ. (ఆనర్స్) ఎం.ఇ. (పి. హెచ్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెకానికల్, ఎం.సి.హెచ్.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones : 36992, 35867

ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల ఒప్పందం ప్రకారం సాగర్ ఎడమ కాల్వకు నీరు

-అసెంబ్లీలో సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 14:

"నాగార్జునసాగర్ ఎడమ కాల్వకింద ఆంధ్ర— హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం క్రింద రావలసిన ప్రతి చుక్కా ఆ కాల్వలో ప్రవహించేటు చెయ్యాలి. ఇప్పుడు ఉన్న ఒక పట మాగాణి పద్ధతి ఆయకటును మార్చిలి. 2:1 నిష్పత్తిలో దోఫసలి ఆరుతరిడి మాగాణి పంటలు పండే ఏర్పాటుచేస్తే నీరు పూర్తిగా సద్వినియోగం కాగలదు" అని మాజీమంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు (జనతా) మంగళవారం శాసన సభలో నీటిపారుదలశాఖ పద్దులపై చర్చను ప్రారంభిస్తూ చెప్పారు. శ్రీశైలం ఎడమ కాల్వ దర్యాప్తు పూర్తి చేయించి ఆ పని త్వరగా జరిగే ఏర్పాట్లు గూడా చేయాలని ప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

ఆయన ప్రసంగంలో ఇల్లాచెప్పారు:

"మొత్తం బడ్జెటులో 40 శాతం నీటి పారుదలకు కేటాయించాలి. బావులన్నిటిని జాతీయంచేసి మరమ్మతులు జరిపించాలి. రైతులపై పన్నులు తగ్గించాలి. లేకపోతే అలుగుటయే ఎరుంగని వారు అలిగితే సాగరాలన్నీ ఏకం కాగలవు. శ్రీశైలం కుడి కాల్వ, పోలవరం, పోచంపాడు రెండోదశ, వంశధార రెండోదశల నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి తెచ్చుకోవాలి. జూరాల ప్రాజెక్టు నిర్మాణానికి ఏం చేస్తున్నారో వివరించాలి. కోట్లకొలది యంత్రాలు దిక్కూ మొక్కూ లేక పడిఉండటం ఘోరం— ఆంధ్రప్రదేశ్ నిర్మాణ సంస్థ క్రిందనే ఆరు కోట్ల రూ. ల యంత్రాలు పనికి రాకుండా పడి ఉన్నవి. ఎవరికి దొరికినట్లు, బోల్ లు వాళ్ళు చిక్కించుకు పోతున్నారు. కృష్ణస్వామి కమిటీ నివేదిక కృష్ణా, గోదావరులు ఏకం ఆయ్యాక వస్తుందా? వంశధార క్రింద ప్రభుత్వం తీసుకున్న భూములకు 95 శాతం పరిహారం ఇవ్వలేదు. వెంటనే ఇప్పించాలి.

"గోదావరి బ్యారేజి నిర్మాణంలో అవసరమైన ద్రవ్యాన్ని కేటాయించి త్వరగా పని పూర్తిచేసే ఏర్పాటులు చెయ్యాలి. జాతీయ ప్రాజెక్టుల అభివృద్ధి సంస్థకు ఈ ప్రాజెక్టును అప్పగించడమే ఆలోచించి చేసిన పని గాదు. దానికి తోడు ఆంధ్రప్రదేశ్ నిర్మాణ సంస్థ ఒకటి. ఇది గవర్నమెంటు డబ్బుతో దళారులను తీసివేసి, కంట్రాక్టర్లనుకుండా గోదావరి బ్యారేజి— శ్రీశైలం ప్రాజెక్టు— పోచంపాడు, అన్నిట్లలో చెయ్యి పెట్టింది. ఏది పూర్తిచేసినటు లేదు. లేనిపోని తద్దినాన్ని తెచ్చి పెటు కున్నట్లు అయింది. వాళ్లు కొందరికి పనులు అప్పజెబుతున్నారు. ఇంజనీర్లు, కార్మికులు, సాంకేతిక ప్రవీణులు కలసి దళారులను తీసివెయ్యగలిగితే అది సార్థకం అయినట్టు లే. అది జరుగలేదు. గోదావరి బ్యారేజి విషయంలో మెడదాక పోయిన్ని తీసుకుందామంటే సాధ్యంగాదు గనుక ఉన్న వారికి డబ్బు ఇచ్చి పని త్వరగా పూర్తి ఆయ్యేట్లు చూడాలి.

"కొల్లేటి ప్రాంతం అభివృద్ధికి కొన్ని కోట్లు కేటాయించి పనిచేసేటా లి. ఈ విషయంలో ప్రభుత్వ వ్యవహారం కొండంబలగం పెటు కొని రాజు కుక్కఅయిన మోరిగా దన్నటు ఉన్నది. నీటి పారుదల బడ్జెటులో యాభైశాతం చిన్నవాటికి పెటా లి. నాగార్జున సాగర్ కాల్వ 72వైలు వరకు సిమెంట్ పూత వ్యవహారం ఏమి చేశారు? వంటకు సవం లేకుండా కాల్వపనులు దొరికిన సమయంలో రెండేసి మైళ్ల పని ఒకరికి అప్పజెప్పి సత్వరం పని పూర్తి చేయించాలి. లేకపోతే ముప్పయి కోట్ల రూ. ల సంపద కోల్పోతాం. అధికారులు తాపటి న కుంటేటికి మూడే కాళ్లన్నటుల ప్రవర్తించరాదు. ఆనాడు ఎడమ కాల్వకు అన్యాయం జరిగింది. ఇప్పటి మంత్రి నోరు పెటు కు అరచినా, అప్పుడు మేము నోరు మూసుకొని ఇబ్బడు నోరు తెరచిన తెలంగాణాకు న్యాయం చేయడానికి ఆయనకు అధికారం వచ్చింది కనుక పూనుకోవాలి. కాల్వచివరి ఉన్నవాడిది వాడి భర్మ అని మంత్రిగారు అన్న వారి ఇక్కట్లు తీర్చడం ఆయన పవాజ ధర్మం. 72 అదనపు నీటికారుదర పథకాలకు సర్వే అయినవి చేసేటా లి. ఎత్తిపోత పథకాలన్నీ ప్రభుత్వమే నిర్వహించాలి. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఈ జాన్‌కైవా అవి పనిచెయ్యాలి.

"ఆయకటులో రోడ్లు కార్యక్రమం నీటి పారుదల ప్రాంత అభివృద్ధిశాఖకు అప్పగించడం నల్గురు భర్తలకు దాన్ని అప్పగించినటులు అయింది.

ఆరు నెలలకు కాని వారు ఒక్కసారి కిలవరు. దానికి మంత్రిగంగారెడ్డిగారిని అధ్యక్షులుగా చేశారు. మంత్రి సుధాకరరావు గారిని రామసాగర్ ప్రాంత అభివృద్ధికి అప్పగించి, ఎక్కడి వారి కక్కడ ప్రాంత అభివృద్ధి అయితే అధికార పక్షంలో వారిని ఖమ్మం నుంచే మంత్రిచేసి పని అప్పగించమనండి. మాకు కావలసింది పని. ప్రపంచ బ్యాంకు ఇచ్చిన డబ్బు 25 శాతం గూడా ఖర్చు కాలేదంటున్నారు. వారెంత ఇచ్చారు? ఎంత ఖర్చుచేశారో చెప్పాలి. ఒక వంక ఇచ్చిన డబ్బు చెల్చించడం. మరొక వంక డబ్బు లేదంటారు. నాగార్జున సాగర్ అంత అస్తవ్యస్తంగా నిర్వహించిన ప్రాజెక్టు ఎంగాకటి కనిపించదు. పరిపాలనలో అంతటివారు లేడని స్తుతింకబడిన వెంగళరావుగారి హయాంలో అన్యాయంగా నీటిపారుదలపై వేసిన ప్రత్యేక పన్నును ఈ ప్రభుత్వం ఎత్తివెయ్యాలి. అఖిల పక్ష రైతులు ప్రభుత్వానికి ఈ మాట చెప్పారు. నీటి తీరువా కావలిస్తే 5 రూ.ల పెంచవచ్చుగాని ఈ పన్ను అన్యాయం. అర్థిక నెన్నులు అనేవి రైతుల బాధల్ని వివరించడానికి తీసుకు రావాలి. మూసీ ప్రాజెక్టు కట్టి 18 ఏళ్లు కాగా మూడేళ్లే అది పూర్తిగా నిండినది. పన్నుల వసూళ్లలో రైతుల మోరలు ప్రభుత్వం ఖాతరు చెయ్యదు. దానివి ప్రమాదకరమైన నీటిపారుదల ప్రాజెక్టుగా మార్చారు. ప్రభుత్వ వ్యవహారం తల్లి పేరు చెబుతాను, తండ్రి పేరు చెప్పను అన్నటులు ఉన్నది."

శ్రీ చీకటి పరశురామయ్యయుడు చిన్న నీటి మరులకు 16 కోట్ల రూ. లు చాలదనీ, జంబూకతి ప్రాజెక్టు [illegible] ఆరంభించి పూర్తి చేయాలని కోరారు.

శ్రీ ఎం. శ్రీనివాసులు శ్రీశైలం ఎడమ కాల్వ దర్యాప్తు పూర్తిచేసి, పనికి పూనుకోవాలనీ, మహబూబ్‌నగర్ జిల్లాలో నీటి మరులు అభివృద్ధికి మధ్యతర పథకాన్ని తయారు చేయాలని కోరారు.

శ్రీ డి. చిన్న మల్లయ్య చిన్న నీటిమరులు చిన్న మోపు చూడటం చిన్న కైతలను నిర్లక్ష్యం చెయ్యడమేనని, ఆయా నీటిపారుదల వర్గంలోని 16 జిల్లాల్లో నీరు ఉపయోగపడేట్టు పథకాలు చేపటా లని కోరారు.

శ్రీ ఎం. జగన్నాథం జాతీయ కాల్వ, పరస్పర కాల్వ అని కాల్వలకు ముప్పు పేరులు పెటిన ప్రభుత్వం అని త్వరగా పూర్తి అయి, అని ఆ ప్రాంతవాసులకు పూర్ణ ప్రయోజనాన్ని ఇచ్చేట్టు చూడా లన్నారు.

శ్రీ వెంకట్రత్నంనాయుడు శ్రోత్రియం గ్రామాల చెర్వులకు మరమ్మతు చేయించాలనీ, సామిశిలకు ఎక్కువ డబ్బు కేటాయించాలనీ, కండ్లేరు ప్రాజెక్టు ఆ ప్రాంతవాసులకు లాభించేట్లు చర్యతీసుకోవాలనీ కోరారు. కణుపూరు కాల్వకు ఎక్కువ డబ్బు కేటాయించి పని పూర్తి చేయించాలన్నారు.

అధ్యక్షస్థానంలో ఉన్న ఉపసభాపతి శ్రీ కె. ప్రభాకరరెడ్డి సాయంత్రం 4 న్నర గం. లకు సభను వాయిదా చేశారు.

హైద్రాబాదు టి. వి.

15-3-79 గురువారం

ప్రథమ చికిత్స, తప్పిట దాన్సు, నీరా భజన్. లలితా ఉభయకర్,

అనంతపురంలో సినిమాహాలు వద్ద బాష్పవాయువు ప్రయోగం

అనంతపురం, మార్చి 14:

స్థానిక సినిమా హాలుపై దాడిచేసిన గుంపులను చెదరగొట్ట డానికి పోలీసులు సోమవారమునాడు భాష్పవాయువు ప్రయోగించారు.

పి. జి. సెంటరు విద్యార్థులు పూరేగింపు జరుపగా, అవూరేగింపులో సంఘ విద్రోహ శక్తులు చేరి సినిమా హాలుపై బడి దానికి నిప్పంటించబోయారు. పోలీసువారు చెదర గొట డానికి ఎంత ప్రయత్నించినా పనిచెయ్యలేదు. గుంపులు మరీ రెచ్చి పోయాయి. వెంటనే చెదర గొట డానికి భాష్పవాయువు ఉపయోగించవలసి వచ్చింది.

అసలు కథ ఏమిటంటే సినిమా టిక్కెట్లు ముగ్గురు పి. జి. సెంటరు విద్యార్థులకు దొరకలేదు. విద్యార్థులకు, సినిమాహాలు సిబ్బందికి మధ్య కొట్లాట జరిగింది. విద్యార్థులను సినిమాహాలు యాజమాన్యం గుండాలను పెటి తన్నించిందని, విద్యార్థులు ఫిర్యాదు చేశారని పోలీసువారు అన్నారు. సినిమా నడుస్తూ ఉండగా గుంపులు హాలుపై బడి ద్వార బంధాలు, తలుపులు బద్దలు కొటా రు. ఎలక్రిక్ కల్ ఫిటింగులను ఫర్నీచరును ధ్వంసం చేశారు. పరిస్థితి ప్రశాంతంగా ఉన్న నగరంలోని కొన్ని ప్రాంతాలలో ఉద్రిక్తత ఉన్నదని, నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయిని పోలీసువారు అన్నారు.

ఇళ్ల పట్టాలకోసం అసెంబ్లీవద్ద ప్రదర్శన

హైదరాబాదు, మార్చి 14:

జంటనగరాలలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, మురికివాడలను మెరుగుపరచాలని కోరుతూ గుడిసెవాసులు, కార్మికులు, ఇళ్లు లేని పేదవారు అసెంబ్లీకి జైత్రయాత్రగా వెళ్లి స్పీకరు శ్రీ దివి కొండయ్య వారికి ఒక వినతిపత్రం సమర్పించారు. సీటిఐస్ ఫెరంవారి ఆధ్వర్యాన ఈ వూరేగింపు జరిగింది.

అనంతరం లాల్‌బహదూర్ పేడియంలోని పచ్చిక బయలులో బహిరంగ సభ జరిగింది.

శ్రీ కె. ఎల్. మహేంద్ర (ఎం. ఎల్. ఏ.) శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఎం. ఎల్. ఏ.), శ్రీమతి స్వరాజ్యం, శ్రీ గోవిందరావు (ఎం. ఎల్. ఏ.) శ్రీ కె. సుబ్బరాజు (ఎం. ఎల్. సి.) ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు.

ప్రభుత్వ పోరంబోకు భూములను స్వాధీనం చేసుకొనేందుకు సిద్ధంగా వుండాలని ఫెరం కన్వీనర్లు శ్రీ జి. ఎం. అంజయ్య, శ్రీ లజీజు పాషా పిలుపు ఇచ్చారు.

పెదనందిపాడు గ్రామపంచాయితీ-టెండరు నోటీసు

పెద్దూరు తాలూకా పెదనందిపాడు గ్రామపంచాయితీకి లూ క్రింద తెలిపిన ఆర్. సి. పూములు సప్లయి చేయుటకు 20—8—79 న తేది మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ కార్యనిర్వహణాధికారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని పంచాయితీ కార్యాలయము వద్ద అందుకొనబడి అదేరోజు ఉదయం గం. 11—30 లకు పాటకై న టెండర్లు సమక్షములో తెరువబడును. ధరావత్తులు చెల్లించనవి, పథకములో కాని టెండర్లు స్వీకరించబడవు.

వరుస నెంబరు.	పథకములు	కాలపరిమితి మొత్తం	ధరావత్తు
1.	1'—6" డయామీటరు మరియు అరు అడుగుల పొడవు గల ఆర్. సి. పూములు సప్లయి.	20నెం.	రు. 150—00
2.	1'—6" డయామీటరుగల కాలర్లు	10నెం.	

(సం) పూషడపు వీరరాఘవయ్య,
కార్యనిర్వాహణాధికారి.





పంచాంగం

1979 మార్చి 15 గురువారం శ్రీ కాళయుక్త నామ సం. ఫాల్గుణ బహుళ విదియ తె. 5—55, పూర్వ రా. 2—12, వర్జ్యం ప. 9—17 ల 11—01 మ.

1979 మార్చి 16 శుక్రవారం బహుళ తదియ (పూర్తి), చిత్రా రా. 3—45, వర్జ్యం ప. 10—42 ల 12—24 మ.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1988 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవరయప్రియమును తన
వలెనెంబలెనెంచుటయు నొరులకు నవి సేయకునికి
వరయుటయు వరమ ధర్మవథమెఱిఙ్గుమీ
(సుమతీ శతకము)

శ్రీకాళయుక్త నామసం. ఫాల్గుణబహుళ విదియ
గురువారం

చిరస్మరణీయుడు శ్రీ ముట్నూరి కృష్ణారావు

2

కృష్ణారావుగారిది గురు గంభీరమైన వ్యక్తిత్వం. స్వాభావికమైన ఆకర్షణ కలిగిన సర్వ వీరుడైన విగ్రహమాయనిది. ఆయన ఆవసరాన్ని బట్టి మాత్రమే మాట్లాడే వాడట. సహాయనిరాకరణోద్యమ రోజులలో ఒకసారి మహాత్మా గాంధి మచిలీపట్టణం రావడం తటస్థించింది. వేదికపై ఆసీనులైన పెద్దలలో కృష్ణారావు గారిని ఆయన మొదటి పర్యాయం చూశారు. కృష్ణారావుగారి నిండు విగ్రహం, మరుకైన కళ్లు ఆయన వాక్పాటవం... ఢిల్లీ వెళ్లిన పిదప డాక్టర్ పట్టాభి గారాయనను కలుసుకొన్నప్పుడు యీ తేజోమూర్తి క్షేమాన్ని గురించి ప్రత్యేకంగా అడిగి తెలిసికొన్నారట. 'ఆయన కన్నులలో నాకు తేజోవేశము కనిపించింది.'' అని కృష్ణారావు గారిని గురించి గాంధిజీ ఆంగ్లంలో అన్నప్పుడు డాక్టర్ పట్టాభి పరమానంద భరితుడైనాడట.

1920 మొదలు 1947 వరకు గాంధిజీ నిర్వహించిన స్వాతంత్ర్య పోరాటాలన్నిటిలో కృష్ణారావుగారు పాల్గొన్నారు. గాంధిజీ తలపెట్టిన మద్య నిషేధం, అస్పృశ్యతా నివారణ, గ్రామీణ పరిశ్రమలు, స్వదేశీ వస్త్రధారణ మొదలగు నిర్మాణ కార్యక్రమాలన్నిటిలో పాలు పంచుకొన్నారు. 1920—30 సం.ల మధ్య కాలంలో తన సహచరులను వెంటతీసికొని కృష్ణాజిల్లాలోని హరిజన వాడలలో గాంధిజీ ఆశయాలను మమ్మిళితంగా ప్రచారం చేశాడు. బందరులో కాంతారి అడ్డకం, తివాచీ నేత పరిశ్రమల అభివృద్ధికి ఈయన చేసిన కృషి ప్రశంసనీయం. బందరు జాతీయ కళాశాల సంస్థాపకార్యములో కృష్ణారావు గారు ప్రముఖులని చెప్పవచ్చు.

శ్రీ కృష్ణారావు రాగద్వేషాల కతీతమైన నిస్వార్థ సేవాపరాయణుడు. ఈయన ప్రజ్ఞావంతుడే కాదు. విరాడంబర జీవితాన్ని పరించిన వాడు. స్వపరపక్షాలు తెలియని నేతృత్వమాని, ఆత్మనిష్ఠాపరుడు. న్యాయం, ధర్మం, మంచి, మాన్యత కొరకీయన ఎటువంటి అడ్డంకులను లక్ష్య పెట్టే వాడు కాదు. రాజాలు— మహారాజులు కూడా ఈయన కంట నుండి వెలువడిన నిశిత విమర్శలకు గురవుతూండే వారు.

కృష్ణారావుగారు రాజర్షి పురుషోత్తమదాసు టాండన్‌ను మరిపించగల నిష్ఠాపరుడు. అధికార కాంక్ష కతీతుడైన ఆత్మాభిమాని. ఆధ్యాత్మ చింతనలో, సాహిత్య సాధనలో తన అధిక కాలాన్ని వినియోగించిన తాత్వికత రాజనీతిజ్ఞుడు, నిష్ఠావరుడైన పత్రికా సంపాదకుడు. తెలుగు— పత్రికా రంగంలో అనేకమంది ప్రత్యక్షంగానో, లేక పరోక్షంగానో కృష్ణారావుగారి 'కృష్ణా పత్రిక' నుండి స్ఫూర్తిని పొందిన వారే.

1879 సం. లో జన్మించి 1949 సం. లో గతించిన కృష్ణారావు 70 సం.ల నిండు జీవితం ముఖ్యంగా ఆంధ్రుల మైనమనకనవదస్ఫూర్తినిస్తూనుంటుంది.

కృష్ణరాయ దర్బారు

బందరులో 'కృష్ణా పత్రిక' కార్యాలయం కొన్ని దశాబ్దాల పర్యంతం ఆంధ్రుల సాంఘిక, రాజకీయ, తాత్త్విక చర్యాల కేంద్రంగా రాణించింది. అది కృష్ణరాయ దర్బారు. దర్బారులో రాజకీయ దురంధరులు, సంఘ సేవా తత్పరులు, తత్వ చింతకులు అంటిన పెద్ద రెందరో ఉండేవారు. ప్రతిరోజు సాయంత్రం దేశ సమస్యలపై దర్బారులో చర్చలు జరుగుతూండేవి. పండితులే గాక అనేకమంది విద్యావంతులైన యువకులు దర్బారుకు చేరుకొంటూ వుండేవారు. ఆనాడు క్రమంగా దర్బారుకు వచ్చి సమస్యా చర్చలో పాల్గొనే వారిలో కోపల్లె హనుమంతరావు, కొత్తా శ్రీరామశాస్త్రి, చెరుకువాడ నరసింహంపంతులు, పట్టాభి సీతారామయ్య, మోచెర్ల రామచంద్రరావు, ఆడివిరాపిరాజు, నిళ్ళవాభ సత్యనారాయణ కోలవెన్ను రామకోటేశ్వరరావు, డి. వి. సుబ్బారావు, చిత్తూరు నాగయ్య, రావూరి సత్యనారాయణ, పింగళి నాగేంద్రరావు, కమలాకర వెంకటరావు మొదలగు వారిని ప్రముఖులుగా పేర్కొనవచ్చును. దర్బారు సభలలో కృష్ణరాయలస్థానం కృష్ణారావు గారిదే. ఆయన పండితుడేగాక రెండు మూడు భాషలలో అనర్గళంగా ఉపన్యసించగల మహా వక్త. మేధావి. నిజంగా అనాటి కృష్ణరాయ దర్బారు అంటే కృష్ణా పత్రిక కార్యాలయం పరిష్కృతమంగా వెలుగొందుతూ వుండేదని అనాటి వారి నాటికీ చెపుతూంటారు.

(అయిపోయింది)

డా. చలసాని సుబ్బారావు.

ఎక్సోటేసంఘసిఫార్సుల అమలు: గ్రంథాలయ మహాసభ విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 14: ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ప్రథమ మహాసభ ఈ నెల 9 నుంచి 11 వరకు ఇక్కడ కేంద్ర గ్రంథాలయములో జరిగింది. ఈ మహాసభకు టూరిజం, గ్రంథాలయం శాఖల మంత్రి శ్రీమతి రోడ్డం విన్సీ ప్రారంభోత్సవం జరుపుతూ, రాష్ట్రంలోని పబ్లిక్ గ్రంథాలయాల పద్ధతికి సంబంధించి సమీక్షా సంఘం చేసిన సిఫార్సులను అమలు చేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి కొన్ని ముఖ్య సమస్యలపై ప్రభుత్వం అప్పుడే చర్య ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలోని వివిధ గ్రంథాలయాలలో చెదురుగా ఉన్న చారిత్రక వస్తువులను కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో సేకరించి, వాటికి కేటలాగ్ తయారు చేయాలని కూడా ఆమె సూచించారు. అప్పుడివి పరిశోధకులకు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండగలవన్నారు.

కాశీ హిందూ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ శ్రీ పి. ఎస్. కౌలా మాట్లాడుతూ, దేశంలో గ్రంథాలయ వ్యవస్థకు వెల కొల్పడంలోను, రాష్ట్ర గ్రంథాలయ మహాసభను, జాతీయ మహాసభను ఏర్పాటు చేయడం లోను ఆంధ్రప్రదేశ్‌దే ప్రథమ స్థానమని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించి లైబ్రరీ జర్నల్‌ను ప్రచురించడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల చట్టం, సమీక్షా సంఘం నివేదికలలోని సిఫార్సులను ప్రస్తావించి, రాష్ట్ర గ్రంథాలయ అథారిటీ, రాష్ట్ర గ్రంథాలయ మండలి వయోజన విద్యా కార్యక్రమం, గ్రంథాలయాల ఏర్పాటు గురించి ఆయన తనఅభిప్రాయాలను వ్యక్తం చేశారు.

గ్రంథాలయాభివృద్ధికి, ప్రత్యేక గ్రంథాలయాలు, విద్యాసంబంధ గ్రంథాలయాలు వయోజన విద్య, లైబ్రరీ, సైన్స్ మొదలైన విషయాలపై మహాసభ ప్రత్యేకంగా చర్చించింది.

ఎక్సోటే సంఘం సిఫార్సులను అమలు చేయాలనీ, రాష్ట్రంలో లైబ్రరీ సర్వీసెస్‌లోని లైబ్రరియన్‌లకు ఇతర సౌకర్యాలు కల్పించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ మహాసభ తీర్మానించింది.

ఆఖరు రోజున జరిగిన మహాసభను సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ప్రారంభించారు. హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్సోటే మాట్లాడుతూ, తమ నాయకత్వంలోని సమీక్షా సంఘం చేసిన సిఫార్సులను వివరించారు. మహాసభ తీర్మానాల పట్ల హర్షం తెలిపారు. తమ సంఘం చేసిన సిఫార్సులలో డబ్బు ఖర్చు లేనివాటిని మాత్రం ఆమోదించి వదిలివేయ రాదన్నారు. గ్రంథాలయాలు అభివృద్ధికి సంబంధించి ఒక సమగ్ర సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ, ఈ సంఘం పర్యవేక్షణ స్వతంత్రత సమకూర్చగలదనీ, కోరారు. గ్రంథాలయాలకు కేటాయిస్తున్న నిధులు చాలా స్వల్పమనీ, ఈ మొత్తాన్ని పెంచాలనీ కోరారు. లైబ్రేరియన్‌లకు వృత్తి విద్యలో శిక్షణ ఇవ్వాలన్నారు.

ప్రొఫెసర్ కౌల్ మాట్లాడుతూ, మహాసభ తీర్మానాలను వివరించారు. ఎక్సోటే సంఘం సిఫార్సులను త్వరగా అమలు చేయాలన్న తీర్మానాన్ని ఆయన గట్టిగా సమర్థించారు. గ్రంథాలయ ఉద్యమానికి 45 ఏళ్లుగా సేవచేస్తున్న శ్రీ ఎక్సోటేను గ్రంథాల యోద్యమపితగా అభివర్ణించారు.

మంత్రి శ్రీ హయగ్రీవాచారి మాట్లాడుతూ, మహాసభ తీర్మానాలను అమలు చేయవలసిన అవసరాన్ని వివరిస్తూ తాము గ్రంథాలయ శాఖకు తెలియ జేయగలవని హామీ ఇచ్చారు. శ్రీ వి. వెంకటప్పయ్య వ్రాసిన "మార్స్ ఆఫ్ లైబ్రరీ సైన్స్" గ్రంథాన్ని శ్రీ కౌలాకు మంత్రి బహూకరించారు. గ్రంథాలయాభివృద్ధికి ప్రభుత్వంపై ఆధారపడడం వల్ల పెద్ద ప్రయోజనం ఉండదనీ, అలాగే ప్రజలపై కనీస పన్ను విధించు వల్ల మనకులను చేకూర్చుకోవచ్చునని చెప్పారు.

శ్రీ వి. వెంకటప్పయ్య తొలుత స్వాగతం ఇచ్చారు. మహాసభ కార్యదర్శి శ్రీ ఎం. వి. మజీద్‌ఖాన్ వందన సమర్పణ చేశారు. రాష్ట్ర లోని వివిధ ప్రాంతాల లైబ్రేరియన్‌లు మహాసభలో పాల్గొన్నారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీమతి నీలా జగన్నాథన్ మహాసభ విశేషాలను వివరించారు.

న్యూయార్క్‌లో వజ్రాల వ్యాపారుల వింత హత్యలు

న్యూయార్క్, మార్చి 13: న్యూయార్క్‌లో వుండే భారతీయ వజ్రాల వ్యాపారి సత్యగుప్తా మృతదేహం పెన్‌సిల్వేనియా రాష్ట్ర లోని పర్వత ప్రాంత గ్రామంలో కనుగొనబడింది. సత్యగుప్తా (వయస్సు 27) 3 లక్షల డాలర్ల విలువైన రత్నాలతో వున్నప్పుడు, అకారణంగా ఎవరో దాడ కనబడకుండా పోయినమీదట అతని మృతదేహం కట్టి వేయబడి వున్న స్థితిలో ఫిలడెల్ఫియా నగరానికి ఉత్తరాన 100 కి. మీ. లోని ఒక పర్వత ప్రాంతంలో కందకంలో పడివుండటం గమనించాడు ఆ దారి వెంటపోయే ఒక వ్యక్తికి కనిపించింది.

అతని తలపై కొట్టిన గాయం ఉన్నదనీ, అతని పూపిరి ఆడకుండా చేయబడిందనీ పోలీసువారు నిన్న తెలియజేశారు.

దాదాపు 3 లక్షల డాలర్ల విలువైన వజ్రాలూ, కెంపులూ, ఇంద్రనీలాలూ, మరకతాలూ వెంట వుండగా అతడు అదృశ్యం అయినట్లు సత్యగుప్తా సోదరుడు తెలియజేశారు.

మార్టిన్ పెరెజెక్ (71) అనే మరొక వజ్రాల వ్యాపారి 5 లక్షల డాలర్ల విలువగల రత్నాలను న్యూయార్క్ హోటలులోని ఒకరు కొనగలరని ఆశపెట్టి చూపించటానికి వెడుతూ వుండగా, ఐదు వారంరోజు ఇలాగే జాడ తెలియకుండా పోవటం జరిగింది.

1977 లో న్యూయార్క్‌కు చెందిన మహిళా వజ్రాల వ్యాపారులు ఒకరి తర్వాత మరొకరు స్వల్ప వ్యవధిలో జాడ తెలియకుండా పోవటం, ఆ తరువాత హత్య చేయబడినట్లు కనుగొనబడటం జరిగింది.

గ్రామీణ కుటీర పరిశ్రమలు

మన రాష్ట్రంలో 65 శాతం పురుష కార్మికులు, 82.8 శాతం స్త్రీ కార్మికులు వ్యవసాయరంగం మీద ఆధారపడి జీవనోపాధి సంపాదించుకుంటున్నారు. అయితే వ్యవసాయ రంగంలో వారికి 4 నెలల నుంచి 6 నెలల వరకు మాత్రమే పనిదొరుకుతుంది. మిగతా కాలం అంతా వృథాగా నడవవలసి వస్తుంది. ఇలాంటి తరుణంలో ఖాదీ— గ్రామోద్యోగ కమీషన్, వారికి ఆయా ప్రాంతాలలో కుటీర పరిశ్రమల ద్వారా పని కల్పిస్తూ, వారిలో కొత్త ఆశలు చిగురింప చేస్తున్నది.

మన రాష్ట్రంలో 1977—78 లో రు. 383.35 లక్షల విలువ చేసే ఖద్దరు వస్త్రం, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు జరిగాయి. గ్రామీణ పరిశ్రమలలో ఉత్పత్తి అయినవి రు. 986.21 లక్షల నరకు అమ్మడం పోయింది 1977—78 వరకు ఖాదీ—గ్రామీణ పరిశ్రమల నుంచి 2.49 లక్షల మందికి ఉపాధి లభించింది. మనరాష్ట్రంలో ప్రస్తుతం 25 ఖాదీ సంస్థలు, 352 గ్రామీణ పరిశ్రామిక విభాగాలు పని చేస్తున్నాయి.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఖాదీ— గ్రామోద్యోగ కమీషన్, అనంతపురం జిల్లా, తాడిపత్రిలోని మార్యా అగ్గిపెట్టెల తయారీ పరిశ్రమకు కావలసిన సాంకేతిక సహకారాన్ని, మండి పరుకునను అందజేస్తున్నది. సూర్యా అగ్గిపెట్టెల పారిశ్రామిక సహకార సంఘం గత ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమైంది. శ్రీ ఎం. కృష్ణమూర్తి అధ్వర్యాన పనిచేసే ఈ సంస్థ మామూలు అగ్గిపెట్టెలు, 'బెంగాల్ లైట్' మార్కు అగ్గిపెట్టెలను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ విభాగంలో ఐదు గురు పురుషులు, 35 మంది స్త్రీలు పని చేస్తూ, ఒక్కొక్కరు రోజుకు రు. 5 సంపాదిస్తున్నారు. కుటీర పరిశ్రమలలో తయారయ్యే ఈ విధమైన అగ్గిపెట్టెలపై కేంద్ర ప్రభుత్వం పన్ను తగ్గించటం వలన, నాణ్యమైన పరుకు కావటం వలన ప్రజలను విశేషంగా ఆకర్షించటమే గాక, సరసమైన ధరలకు అందుబాటులో వుంటాయి.

మేలాపురం సిల్క్ వీవింగ్ సెంటర్

హిందూపురానికి పడమటన గల మేలాపురంలో గుంతి గ్రామ స్వరాజ్య సంఘం ఉపాధ్యక్షుని అధ్వర్యాన పట్టు నూలు దారం తయారీ కేంద్రం పనిచేస్తున్నది. ఈకేంద్రం స్థాపనకు ఖాదీ— గ్రామోద్యోగ కమీషన్ రు. 9 లక్షలు అందజేసింది. ఈ పరిశ్రమలో పట్టు పురుగు కాయలను ఉడకబెట్టి, దాని నుంచి పట్టు దారాన్ని తీయటం. ఈ విధమైన పట్టు దారం తయారీ పరిశ్రమ మనరాష్ట్రములో ఇదే మొదటిది. ఈ కేంద్రంలో పనిచేసే 34 మంది కార్మికులు పట్టు పురుగు కాయల నుంచి పట్టు దారం తీసి పట్టు పీటెలు, వస్త్రం తయారు చేసే కేంద్రాలకు చౌకగా సరఫరా చేస్తుంటారు. ఈ కేంద్రం పట్టు పురుగు కాయలను పశ్చిమబెంగాల్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు విరివిగా చేస్తున్నది.

—ఎస్. భాస్కరరాజయ్యరావు.

నూతన కొత్త కేంద్ర పాఠశాలల స్థాపనకు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 14: దేశంలో దాదాపు నూరు నూతన కేంద్ర పాఠశాలలను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ సహాయమంత్రి శ్రీమతి రేణుబాదేవి పార్లమెంటు రాజ్యసభలో తెలియజేశారు. వచ్చే కొద్దివారాలలోనే ఇందుకు సంబంధించిన స్థలాల నిర్ణయం జరుగుతుందని కూడా ఆమె ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

లేఖలు

శకసంవత్సరం

ఆర్యా! శక సంవత్సరము నూతన సంవత్సరాది 22—3—79 అయి ఉన్నది. అప్పటినుండి 1901 సంవత్సరము ప్రారంభమగును. ఇంతవరకూ సెంట్రల్ గవర్నమెంటువారు గాని, ప్రొవిన్షియల్ గవర్నమెంటువారుగాని, నేవల్ కాలెండర్‌కు ప్రాముఖ్యమూ ఇచ్చియుండలేదు. కారణము తెలియదు. ఈ శాలివాహన శకం 20 వ శతాబ్దమునకైనను సంవత్సరాదిని శలవుదినముగా ప్రకటించగలరని నమ్ముచున్నాను.

బి. శ్యామసుందరి, 40. 9—15, కళానగర్, విజయవాడ—520010.

షష్టిపూర్తి

ఆర్యా! షష్టి పూర్తి ఉత్సవాలని గూర్చి శ్రీ వి. సి. సోమయ్య చౌదరి స్వాతంత్ర్య సమరయోధుడుగారి లేఖ చూచి ఈ లేఖ వ్రాస్తున్నాను.

నేను కొన్ని ఏండ్ల క్రితం విశ్వకవి రవీంద్రుడు వ్రాసిన ఒక చిన్న కథ చదివాను. అందులో ఒక సంసారంలో కొందరు వారి పూజామందిరంలో ఒక రాగి బిళ్లకు పూజ చేస్తారు. ఈ విధంగా తరాలు మారుతవి. ఒక తరంలో ఒక యువకుడికి ఉత్సుకత పెరిగి విజ్ఞాన వంతుడవటంవల్ల ఆ రాగిరేకు మీద అక్షరాలు చదువుతాడు. అది వాళ్ల పూర్వీకులో ఒక రు ఆంగ్లేయులవద్ద బిళ్ల బంట్రోతుగా పేనుకున్నారి రాగి బిళ్ల. ఆ యువకుడికి కోపం వచ్చి గంగలోకి విసిరేస్తాడు. స్వాతంత్ర్యం కోరేవాడవటంవల్ల.

200 సంవత్సరాల ఆంగ్ల పాలనలో మనలో బానిసత్వం జీర్ణించుకుపోయినది. పూజ్య బాపూజీ దయవల్ల మనకుస్వాతంత్ర్యం లభించినా నెహ్రూ వంశీయులకు బానిసలుగా బతకాలని అనుకోటం మన తప్పు కాదు. మన రక్త దోషం. యోధుడు గారి "మాట అటుఉంచి మన ముఖ్యమంత్రి ఎవరైనా వారు ఏ రాజకీయపు 'పిల్లిమంత్రాలు' వేసిన దాన్ని చూచి 'బిస్' అంటూ దాన్నే మనంగా భావించడం మనం చేసుకున్న ప్రారబ్ధం. ఇదేనా యోధుడుగారు సంపాదించిన స్వాతంత్ర్యానికి అర్థం.

తోరణాలు, ద్వారాలు, పైకులు, పూలదండలు ఇవేగా మనం స్వాతంత్ర్యంపొందిన పిదప నేర్చుకున్న నాగరిక లక్షణం? ఇవి కనపడగానే మనయోధుడుగారి ప్రయాణం ఆగడంలో అబ్బురం లేదు.

విశేషాలు వ్రాస్తూ వారు రెండు కళ్లూ చాలవన్నారు. నిజమే! ఇందిరా కాంగ్రెస్ నాయకుడు సభలని చూడడానికైనా ఆ పరమేశ్వరుడు మనకి మూడో కంటిని పంపితేబాగుండును!! నేను ఈనందర్భంలో 'పూర్ చెన్నారెడ్డి' అని జాలిపడతాను. ఎందుకం టారా? ఆలనాడు సంజయ గాంధికి వచ్చిన పంథా పూర్వాపరి ఏరి? ఇంకా యోచిస్తే ఇందిరాగాంధి—సంజయ గాంధి— ఈనాడు చెన్నారెడ్డి ఎవరికి అక్కరలేదండి? సభలు— కిరీటాలు— ద్వారాలు— రంభ, పూర్వాపరాలేరా? 'సొంత డబ్బా కొంత మనకోయ్' అన్నారు ఒక కవి!

వేటూరి విశ్వనాథ్,
జరిపాడ,—కృష్ణా.

బడ్జెట్

ఆర్యా, 1979—'80 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వ్యయ పట్టికను వరదసింగ్‌గారు ప్రవేశపెడుతూ దీనివల్ల పెరిగినధరల వల్ల మధ్య వరగతి, సామాన్య ప్రజలపై ఎటువంటి ప్రభావము యుండదని అన్నారు. రాజనారాయణ్‌గారు కూడా 30 సంవత్సరాల నుంచి యింతచక్కటి 'బడ్జెట్' ప్రవేశపెట బడలేదన్నారు.

పెట్రోలు ధర ఎప్పుడయితే పెరిగిందో రవాణా ఖర్చులు అప్పుడే పెరుగుతాయి. తత్ఫలితంగా నగరాలనుంచి, పట్టణాలనుంచి గ్రామానికి చేరే ప్రతి వస్తువు ధర పెరుగుతుంది. గ్రామస్తుడికి కావలసిన ప్రతి నిత్యావసర వస్తువు పై ధర పెరుగుతుంది. కిరసనాయిలుకూడా ధనికవర్గాలవారే ఉపయోగిస్తున్నారా? గ్రామాలలో 'పెంట గ్యాస్' లేక విద్యుచ్ఛక్తి లేక కేవలము పొలాలతో పంట పోగే మధ్య తరగతి ప్రజలపై కిరసనాయిలు ధర పెంపు సురలోక బాలము కాదా!

సామాన్య మానవుడు 'టూ' 'మేను' వాడక పోవచ్చు. ఈనాటిమధ్యతరగతి ఏజ్ వింతగానో 'టూ' 'మేను' వాడుతున్నారంటే అతిశయోక్తి కాదేమో! 'టూ' 'మేను' ధర పెరిగినందువల్ల 'టూ' 'పొడరు' ధర పెరిగే అవకాశముందిగదా! తద్వారా పడుతూ బాధ సామాన్య మానవుడు. 'సబ్బు' సామాన్య మానవుడు వాడడములేదా బట్టలు శుభ్రము చేసుకొనే పొడర్లు సామాన్యులు వాడడములేదా వాళ్ల మరిన వస్త్రాలతోనే ఉంటున్నారా? వీటిపై పెరుగుదల ప్రభావము వారిపై పడదా?

'మభుదండావతే'గారు చిన్న పిల్లలకు మరో రెండేళ్లపాటు రైళ్లలో స్వేచ్ఛ సంచారానికి తావిస్తే, చరణ్‌సింగ్‌గారు పిల్లలు ఎక్కువగా తినడానికి ఇవ్వడే చాక్‌లెట్లు వీడా, బిస్కెట్లు వీడా పెంచారు. అంతర్జాతీయ బాలల సంవత్సరములో మన ప్రభుత్వము 'బాలలకిచ్చే బహుమతి యిదేనా'

'ఇన్‌లాండ్ లెటరు' లెటరు సామాన్య మానవుడు వాడడా?

కుటీరపరిశ్రమలను ప్రోత్సాహపరుస్తూ నంటున్న మన ప్రభుత్వము అగ్గిపెట్టెలపై 'పన్ను' ఎక్కువ చెయ్యడము చూస్తే ఆశ్చర్యంగానే ఉంది.

జోస్యుల నాగేశ్వరరావు, 29—ఎ, లేక్ స్లేప్, కలకత్తా— 700029.

మనసినిమాలు



దర్శకునిపేరు హిందీలో తగదా!

(రు.10 బహుమతిపొందిన లేఖ)

సినిమాలలో టైటిల్స్ వేయునప్పుడు సినిమాకు ప్రముఖవ్యక్తి అంటిన దర్శకుని పేరు చివరకు అంక్షములో కూడా చూపిస్తూ భయంకరమంటిన మ్యూజిక్ నిస్తున్నారు. జాతీయ భాషయంటిన హిందీలో చూపించరు ఎందుకని?

— వి. గురువారెడ్డి, మున్నంగి.

'ఈ సిన్మా విడుదలైనప్పుడు రెండ్రోజుల కంటే ఎక్కువ ఆడదని చెప్పాను. ఇప్పుడు, మాటాట మీద న్యాకేనప్పుకం పోయింది!'

అరణ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

11 వ సర్గ

వాతాపి జీర్ణం

ఇష్ట్వాక దాకిల క్రూరో
వాతాపి రపి చేల్వలః
భ్రాతరే సహితా వాస్తాం
బ్రాహ్మణమ్నున్ మహామునే 55

ఒక చిన్న కథ ఆశ్చర్యకరం. చెప్తాను విను లక్ష్మణా!

మునుపు ఇక్కడ ఇద్దరు రక్కసులుండేవారట! వాళ్లు బ్రాహ్మణుణ్ణి చంపడమే తమ పనిగా కంటపడిన బ్రాహ్మణుణ్ణి దారుణంగా చంపివేసేవారు. ఒకడిపేరు వాతాపి, ఇంకొకడి పేరు ఇల్వలుడు. ఇద్దరూ అన్నదమ్ములు...

ధారయన్ బ్రాహ్మణరూపం
ఇల్వల స్సంస్కృతం వదన్
ఆమంత్రయతి విప్రేన్మ
శ్రాద్ధ ముద్దిశ్య నిర్వృణః 56

ఆ దుష్ట రాక్షస సోదరులు ఒక అద్భుతమైన నాటకం ఆడేవారట! ఇంట్లో తద్దినమని చెప్పి బ్రాహ్మణులను నిమంత్రించే వారు. వారిలో ఇల్వలుడు బ్రాహ్మణ రూపధరుడై సంస్కృతములో మాట్లాడేవాడు. బ్రాహ్మణ రూపమేగాని కనికరమనేది ఏ మాత్రంలోనూ వాడిలో వాసన కైనా ఉండేది కాదు.

భ్రాతరం సంస్కృతం కృత్వా
తతస్తం మేష రూపిణం
తాన్ ద్విజాన్ భోజయామాస
శ్రాద్ధదృష్ట్యేన కర్మణా 57

వాడు వాతాపికి చెప్పగా వాతాపి మేకలాగా మారి పోయేవాడు. శ్రాద్ధానికి తగినట్లు వాణ్ణి చంపి వండి వడ్డించేవాడు.

ఈ మాయ తెలియక బ్రాహ్మణులు తుష్టిగా అరగించేవారు.

(సశేషం)

భక్తఫలం

15-3-79 గురువారం

శకవర్షం 1900 ఫాల్గుణమాసం 24

మేషం :— ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. వృత్తిలో పాటు వారి పాటే పెరుగుతుంది.

వృషభం :— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి శుభ్య సంతోషాలు అభిస్తాయి.

మిథునం :— మీ కార్యక్రమాలు అడుగుపడిగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

కర్కాటకం :— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుపడుతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

సింహం :— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకుంటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

కన్య :— ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది.

తుల :— సాహసికవ్యవహారాల్లో నష్టం వస్తుంది. వ్యతిరేకమైన పోర్టులను వింటారు.

వృశ్చికం :— విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు :— నూతన వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్పుకొంటారు.

మకరం :— రావలసిన డబ్బు మీ యానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలు వింటారు.

కుంభం :— మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

మీనం :— ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

—యమహేష్.

చప్పట్లు కొట్టవద్దు!

సినిమా ప్రపంచంగా వంద రోజులు ఆడింది. తత దినోత్సవం.. థియేటరులోను... థియేటర్ బయటా జనం కిటకిటలాడిపోతున్నారు.... వందే మాతరం అవగానే.. వో వక్త లేచి మైకు దగ్గరకు వచ్చాడు... మీరంతా తారలను చూద్దామని వచ్చారు మీరు న ఉపన్యాసం వింటే.. అల్లరి చేయకుండా వింటే. మీ అభిమాన హీరోగారి చేత పాట పాడిస్తాను... అన్నాడు. పాట దద్దరిల్లేలాగా జనం చప్పట్లు కొట్టేరు. ఆ వక్త.. ఆ చప్పట్లు అన్నీ తమ వాగ్ధాటికే అనుకొన్నాడు... నేను మూడో వక్తాడు మాట్లాడతానని చెప్పినవాడు.. చప్పట్లు మాట్లాడతాయని అనర్గళంగా మాట్లాడేడు

ఆ చప్పట్లు తొమ్మిదిలో రెండు సినిమాల చిత్రం గురించి మాట్లాడేడు.... మిగతా అంతా... తన గురించి.... తాను ఎన్ని సభల్లో ఎలా మాట్లాడినదీ చెప్పేడు

జనం మధ్యమధ్యలో చప్పట్లు కొడుతున్నారు చప్పట్లు వినగానే... ఆ వక్తకు భావుడు ఉప్పొంగిపోతున్నాడు.. నేను ఇంతటితో విరమిస్తున్న అన్నవాడల్లా.. మళ్లీ మొదటికే వస్తున్నాడు.

మిమ్మల్ని ఇక కూర్చోమని జనం అంతా చప్పట్లు కొడుతున్నారు... అని ఒక్కరూ ఆయనకు చెప్పలేక పోతున్నారు.

ఈ దోరణి అంతా చూసిన హీరోగారు. తనకు వేసిన గజమాల... వో ఆరటన్ను బరువుగల దండ తీసి.. ఆయన మెల్లగా నేసి.. సోదరులారా క్షమించండి! నేను రైలుకు వెళ్లాలి! షూటింగ్ ఉంది! అందువల్ల.. ఇంత మంచి ఉపన్యాసానికి అంత రాయం కలిగించవలసి వచ్చింది. అంటూ తన ఉపన్యాసం మొదలు పెట్టి ఉం...

అర టన్ను పూలమాల మెల్లో పడగానే ఆ వక్త.. గిలగిలలాడిపోయాడు నోట మాట రాలేదు.. దండ వేస్తున్నప్పుడు ఫోటో తీయలేదని ఫోటోగ్రాఫర్‌ని తిడుతూ... గుణుస్తూ తన సీటులోకి వెళ్లి కూర్చున్నాడు.

ఆ సభా నిర్వాహకులు. మూడురోజులు కష్టపడి తయారు చేసిన కార్యక్రమం తలక్రిందులు కావడంతో కంగారుపడిపోయారు. నటీనటులకు షీల్డులు ఇవ్వబోయారు.. వందన సమర్పణ చెప్పేశారు. జనం గొల్లమన్నారు!

షీల్డు ఇస్తున్నటు గా ఒక్క పోజు ఇవ్వండి. ఫోటో తీస్తాను... అంటూ ఫోటో గ్రాఫర్ హీరో వెంట పడ్

హోలీ వేడుకల్లో 'భంగ్' సేవించిన ఉస్మానియా విద్యార్థులకు అస్వస్థత

హైదరాబాదు, మార్చి 14: ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలోని హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులలో సుమారు 55 మందికి వాంతులు, కడుపులో తిప్పడం వంటి లక్షణాలు ఏర్పడటంతో వారిని గాంధీ ఆస్పత్రికి తీసుకుని వెళ్లారు.

వీరు 'భంగ్' సేవించినట్లు తెలుస్తున్నది. హాస్టల్ విద్యార్థులు హోలీపండుగ సందర్భంలో రంగులు జల్లుకుని 'భంగ్' సేవించినట్లు విశ్వ విద్యాలయ వర్గాలవారు తెల్పారు. ఈ మత్తుమందును సేవించగానే వారు వాంతులు చేసుకోవడం ప్రారంభించారు.

విద్యార్థులలో కొందరికి విశ్వ విద్యాలయ ఆవరణలోని డిస్పెన్సరీలో ప్రథమ చికిత్స చేసి తర్వాత గాంధీ ఆస్పత్రికి తీసుకునివెళ్లారు. వసీనం బయటగురు ఆస్పత్రిలో ఉండవలసి ఉంటుందని, మిగతా వారిని వైద్య పరిశీలనలో ఉంచామని ఆస్పత్రి ఆర్. ఎం. ఓ. తెలియ జేశారు.

హోలీ వేడుకల్లో సంజీవరెడ్డి, కోసిగిన్

న్యూఢిల్లీ, మార్చి 14: రాష్ట్రపతిభవన్‌లోని మొగుల్ గార్డెన్స్‌లో హోలీ వేడుకలు కడు వైభవంగా జరుపబడ్డాయి. రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్, రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

రష్యా ప్రధాని పసుపు కలిసిన గోధుమ రంగు పౌడరు సూటు వేసుకున్నారు. ఆయన గార్డెన్స్‌కురాగానే తనకు రంగులంటే ఇష్టమని చెప్పారు. ఆయన ఇలా చెప్పగానే రాష్ట్రపతి శ్రీ రెడ్డి ఆయన వద్దకు వెళ్ళి ఆయన నుదుటిపైన, దుస్తులపైన రంగులు పూశారు.

రష్యా ప్రధాని, రాష్ట్రపతి, తామిద్దరినీ కలిపి ఫోటో తీయడానికి సమయం కోసం నిరీక్షిస్తూ దగ్గరలో నిలబడి ఉన్న కెమెరా మెన్‌పై రంగులు జల్లారు.

ఈ పండుగ సమయంలో శ్రీ కోసిగిన్ ఇక్కడ ఉండటం తమకు ఆనందాన్ని కలిగిస్తున్నదని రాష్ట్రపతి అన్నారు. రష్యాలో కూడా వసంతోత్సవాన్ని జరుపుకుంటారని రష్యా ప్రధాని తెల్పారు.

తర్వాత అక్కడ ఉన్నవారికి అరటిపండ్లు, నారంగులు ఒకరి కొకరు నుదుటిపై రంగులు బర్రీపంచి పెట్టారు. వారిలో రష్యా ప్రధాని పూసుకున్నారు.

ముక్కుసూటి మనిషి: టెంగ్ పెవాజ్‌పేయి అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 14: చైనా వాయకుడు శ్రీ టెంగ్ ముక్కుసూటిగా, కటువుగా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడతారని, ఆయనతోమాట్లాడటం తమకు సరదాగా ఉంటుందని శ్రీ వాజపేయి కలకత్తా వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెల్పారు.

టెంగ్ పద్దతిలోనే మీరు ఆయనకు జవాబిచ్చారా అని ప్రశ్నించగా "నేను అలా అండిగా మాట్లాడాను" అన్నారు.

గ్రెనడా ప్రభుత్వ పతనం: ప్రధాని గైరీ పలాయనం

బ్రిడ్జిటౌన్, మార్చి 14: బారిబియన్ ప్రాంతంలోని గ్రెనడా దీవి ప్రధానమంత్రి సర్ ఎరిక్ గైరీ ఒక టెలిఫోన్ గోష్ఠిలో తమను విప్లవ కారులు పదవీచ్యుతుని గావించినట్లు చెప్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఈ తిరుగుబాటు దార్లను పట్టుకోవడానికి అమెరికా, బ్రిటన్లు సహాయ పడాలని కోరారు. తిరుగుబాటు దార్లు ఒక చిన్న కమ్యూనిస్టు ముఠాగా చిత్రించారు. దీవిలోని రేడియో కేంద్రాన్ని మాత్రం వారుస్వాధీనపరచుకున్నవలననే నిజమేనని అంగీకరించారు.

ప్రతిపక్ష నాయకుడు మారిస్ బిషప్ రేడియో గ్రెనడాలో ప్రసంగిస్తూ ఎరిక్ గైరీ ప్రభుత్వాన్ని పడగొట్టినవర్గానికి తానే యువకుడనని తెలిపారు. క్రొత్తవిప్లవ ప్రభుత్వ వాయకుడుగా తమను స్థాపించుకున్నారు. ఎరిక్‌గైరీ దేశంనుంచి పారిపోయినట్లు ప్రకటించారు.

ఈ తిరుగుబాటు వర్గం పేరు "జ్యూయెల్" అని తెలుస్తున్నది. తాత కాలపై ప్రతీకారం దాడి జరిగిందని, సైన్యం వోడిపోయిందని ప్రకటించారు. మాజీ మంత్రులు పాలామంది అరెస్ట్ చేశామని మారిస్ బిషప్ వెల్లడించారు.

గ్రెనెడా మొత్తం జనాభా ఒకలక్ష. ఈదీవి 1974లో బ్రిటిష్ పాలనలోనికి కలిగి వున్నది.

మార్షల్ బిషప్ నాయకత్వాన నూతన విప్లవ ప్రభుత్వం గ్రెనడాపై పూర్తి ఆధిపత్యం కలిగివున్నట్లు తాజా వార్తలు సూచిస్తున్నాయి. పోలీసుబారాలపై విగురవేయబడివున్న వతకాలు చూడగా అవి అత్యాధునిక స్వైన్యాలకు లొంగిపోయినట్లు స్పష్టమవుతుంది. రాజధానిలో కర్ఫ్యూ విధించారు. "పెరల్" విమానాశ్రయాన్ని 12 మంది సాయుధులు కాపాడుతున్నారు.

అచ్చంపేటసర్పంచ్ కాంగ్రెసు (ఐ) లో చేరిక

హైదరాబాదు, మార్చి 14: మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట గ్రామ సర్పంచ్ శ్రీ సత్యనారాయణసింగ్ భారత కమ్యూనిస్టు పార్టీ (సి. పి. ఐ.) సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెసు (ఐ)లో చేరినట్లు డా. ఆర్. ఎం. మనోహర్ (ఎం. ఎల్. ఏ.) ఒక ప్రకటనతో తెలియజేశారు. ఆయన కాంగ్రెసు (ఐ) లో చేరుతూ తీసుకొన్న నిర్ణయాన్ని ప్రదేశ్ కాంగ్రెసు (ఐ) అంగీకరించిందని డా. మనోహర్ తెలిపారు.

శ్రీ సింగ్ గత 11 ఏండ్లుగా సర్పంచ్ పదవిని నిర్వహిస్తున్నారు.

15 న హరిజన, ఎస్. సి. ఎస్. టి. సంఘాలు అసెంబ్లీకి ఊరేగింపు

హైదరాబాదు, మార్చి 14: హరిజన శాసనసభ్యుడు శ్రీ ఈశన్నకు మంత్రాలయంలో జరిగిన సంఘటనకు నిరసనగా హరిజన శాసనసభ్యులు, యువజన కాంగ్రెసు నాయకులు, సాంఘిక సంస్థలు హాస్టలు విద్యార్థులు ఈనెల 15వ తేదీనాడు అంబేద్కర్ విగ్రహం నుండి అసెంబ్లీకి భయలుదేరే వూరేగింపులో పాల్గొనవలసిందిగా రాష్ట్ర యువజనకాంగ్రెస్ (ఐ) నాయకులు, హైదరాబాదు నగరకాంగ్రెసు (ఐ) కార్యదర్శి శ్రీ ఎస్. బాలపారయ్య, శ్రీ ఆర్. ఎ. జీవానందం ఒక ప్రకటనలో తెలియజేశారు.

అదేవిధంగా షెడ్యూల్డు కులాల, తరగతుల సంఘాల వారు అదే తేదీనాడు అక్కడి నుండే చౌమొహల్లా వూరేగింపు ఆరువుతారని కార్యాచరణ కమిటీ కన్వీనరు తెలియజేశారు.

దొడ్డబళ్లాపూరు కేసులో వాది దరఖాస్తు: మేజిస్ట్రేటు సమ్మతి

బెంగుళూరు, మార్చి 14: దిన్నిక సంఘం నుంచి అసత్యాలు తెప్పించాలని కోరుతూ దొడ్డ బళ్ళాపురు తప్పు ఆఫిడవిట్ కేసులో వాది శ్రీ నీలకంటయ్య న్యాయవాది శ్రీ జగన్నాథ్ దాఖలు చేసిన దరఖాస్తును ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ వి. మోహన్‌రావు అనుమతించారు. శ్రీమతి ఇందిరా గాంధి పేరుతో రిజిస్ట్రేషన్ అధికారి విడుదల కొన్న లాగి తాలు దాఖలయినవనే ఆరోపణకు సంబంధించిన ఈ అసత్య పత్రాలు ఎన్నికల సంఘం ఆధీనంలో వున్నాయి. కర్నాటక భూమి అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆర్. ఎల్. జాలప్ప ఆఫిడవిట్‌పై సాక్షిగా సంతకం చేసినట్లు ఆరోపించబడినందున ఆయన వ్రాత ప్రతులు, సంతకం నమూనాలను తెప్పించాలని శ్రీ జగన్నాథ్ మరో దరఖాస్తు దాఖలు చేశారు.

ఏప్రిల్ 2 వ తేదీన ఈ దరఖాస్తుపై అభ్యంతరాలు పరిశీలించాలని మేజిస్ట్రేటు నిశ్చయించారు.

రాళ్ళపల్లి మృతి: ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాదు, మార్చి 14: తెలుగు, కన్నడం, సంస్కృతభాషలలో ప్రముఖ పండితుడు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ మృతిచెందుట్ల ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి తమ సంతాపాన్ని తెలియజేస్తూ దిగువ సందేశాన్ని జారీ చేశారు.

తెలుగు, కన్నడ, సంస్కృత భాషలలో పండితుడు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ మృతిచెందారన్న వార్త నాకు తీవ్రసంతాపాన్ని కలుగజేసింది. గత ఆదివారంనాడు సాయంత్రమే తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఆయనను 'ఆస్థాన విద్వాన్'గా గౌరవించారు. ప్రతిభావంతుడైన పరిశోధకుడుగా తెలుగు భాష, సంగీతాలకు ఆయన చేసిన సేవలు కలకాలం మన స్మృతిపథంలో నిలిచిఉంటాయి. తిరుపతి ఓరియంటల్ ఇన్‌సిట్యూట్‌లో పరిశోధకుడుగా 'అన్నమాచార్యకీర్తనలు' ఆయన పరిష్కరించారు. తెలుగు వాఙ్మయానికి, సంగీతానికి ఆయన చివరలేని సేవచేశారు. ఆయన మృతివల్ల మనదేశం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఒక గొప్ప పండితుణ్ణి కోల్పోయింది.

ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను."

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీసభ్యుడు, ప్రముఖ తెలుగు కవి శ్రీ గుఱాం యూసేన్ శ్రీ అనంతకృష్ణశర్మ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తంచేస్తూ ఆంధ్ర సాహిత్య లోకం మహా సాహిత్య వేత్తను, సాహిత్య విమర్శక రత్నాన్ని కోల్పోయింది. శ్రీ శర్మ కొత్త పాతల మేలుకలయికగా, తెలుగు భాషను సాహిత్యాన్ని సంగీత ప్రపంచాన్ని మనంపన్నం గావించిన మహా రచయిత సంగీతకారులు అని పేర్కొన్నారు.

ప్రధానితో కోసిగిన్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 14: రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ ఈరోజు ఉదయం ప్రధాని శ్రీ మొరార్జీతో మరోవిడత అంతరంగిక చర్చలు జరిపారు.

9వ తేదీన శ్రీ కోసిగిన్ ఇక్కడికి వచ్చాక ప్రారంభమైన చర్చలలో ఇది నాలుగవ విడత. ఈరోజు ఉదయం జరిగిన చర్చలకు సహాయకులెవరూ హాజరుకాలేదు. చర్చలు రెండున్నర గంటలసేపు జరిగాయి.

యాగంటి తిరునాళ్ళలో కొత్తపేట స్కౌట్ల సేవలు

కర్నూలు, మార్చి 14: కర్నూలు జిల్లా బనగానపల్లెకు 7 మైళ్ళ దూరంలోని యాగంటేశ్వర దేవాలయంలో ఇల్లూరు కొత్తపేటజిల్లా పరిషత్ హైస్కూలు స్కౌట్ బాలురు తిరునాళ్ళ సమయాన ప్రజలకు ప్రథమచికిత్సా సేవ చేశారు. స్కౌట్‌మాస్టర్ శ్రీ యస్. ఉస్మాన్‌మియ్యా ఆధ్వర్యం వహించారు. స్కౌట్ బాలురు ప్రజలకు ఆరోగ్య నియమాలు నిబంధనల్ని గురించి వివరించి అవసరమైనప్పుడు శక్తి వంచనలేని సహాయం అందజేశారు. దేవాలయ ఆవరణను శుభ్రపరచి త్రాగేటి నీటిని మలినం కాకుండ కాపాడారు. జేబుదొంగల నుండి రక్షణ కల్పించారు. వీరి సేవలకు సేవను దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తలు, ప్రజలు, ప్రభుత్వోద్యోగులు అభినందించారు.

స్కౌట్ విద్యార్థులను ఉత్సాహంగా తీర్చిదిద్దినందుకు స్కౌట్ మాస్టర్ శ్రీ యస్. ఉస్మాన్‌మియ్యాలపుడి ప్రశంసలుపొందారు. స్కౌట్ బాలురకు దేవస్థానం పక్షాన వారికి రెండు పతకం బహూకరింపబడింది. స్కౌట్ బాలురకు రెండు వెండి పతకాలు బహుమానంగా ఇవ్వబడ్డాయి.

'ఏపెక్స్' బాంకు శాఖలుగామార్చుకు అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 14: రాష్ట్రంలోని 205 సహకార అభివృద్ధి బ్యాంకులను ఏపెక్స్ బ్యాంకు శాఖలుగా మార్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీమతి డి. ఇందిర (ఎం. ఎల్. ఏ.) మరో 5 గురు విజ్ఞప్తి చేశారు. ఇలా మార్చడమం వలన వాటి నిర్వహణ మెరుగవుతుందని వడ్డీ రేటు 1శ్నర శాతమం తగ్గుతుందని వాటాదారులకు డివిడెండ్లు లభిస్తుందని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇందుకు సంబంధించిన శాసనాన్ని ప్రవేశ పెట్ట గలమని వాగ్దానం చేసినట్లు పేర్కొన్నారు.

బియ్యం రవాణాకు వాగన్ల కొరత

ఏలూరు, మార్చి 14: వాగన్ల కొరతవల్ల తాడేపల్లి గూడెం రైలు స్టేషనులో సుమారు 1400 వాగన్ల బియ్యం పేరుకుని పోయింది.

భారత ఆహార సంస్థ 700 వాగన్ల ధాన్యం ఎగుమతికి అనుమతి నిచ్చింది. ఇది కాకుండా మరో 700 వాగన్ల ధాన్యాన్ని స్వంతంగా ఎగుమతి చేసుకోవడానికి మిల్లర్లకు అనుమతి నివ్వబడింది.

ఇందుకు కావలసినన్ని వాగన్లను రైల్వే అధికారులు సమ్లమ్ చేయలేక పోయినట్లు తెలుస్తున్నది.

తాము సేకరించిన బియ్యం ధాన్యాన్ని ఎగుమతి చేయ గలిగితే తప్ప, రబీ ధాన్యాన్ని కొనుటలు చేయలేమని ఎత్తికులు చెప్పారు. రబీధాన్యం కొద్ది రోజులలో మార్కెటులోకి రావడం ప్రారంభమవుతుంది.

మెక్సికోసిటీ, మార్చి 14: ఇటలికి ఉత్తరంగా 450 కిలోమీటర్ల దూరంలోని శాన్‌లూయాస్ పాటో సీలో ఒక బస్సు కొండ చరియ మీది నుండి దొర్లి పడి ఘటితంగా కనీసం 13 మంది మరణించారని, 14 మంది గాయపడ్డారని పోలీసులు తెల్పారు.

వార్తా కదంబం

వసతి విద్యాకేంద్రం

కరీంనగర్‌లోని ఆదుంతి సంఘంవారు హరిజనవాడలో వసతి విద్యా కేంద్రాన్ని నెలకొల్పగా, సంఘ స్థాపకులు శ్రీ సిసికంటి భూమయ్య ఈనిని ప్రారంభించారు. ఈ పండుగ జరిగిన సమావేశానికి శ్రీ ఎం. రాజయ్య అధ్యక్షత వహించారు. సర్వశ్రీ స్వామి, టి. శివన్న, ఎం. పోచాలు, బిన్. హనుమంత్ ప్రభృతులు మాట్లాడారు.

ఘట్ కేసర్

ప్రభుత్వ అధికారులకు ఈ పాటశాలకు అవసరమయ్యే వరికరాలు సమకూర్చాలని సంఘాధ్యక్షుడు శ్రీ నాలి వెంకటయ్య కోరారు.

జిల్లా పరిషత్తు ఉన్నత పాటశాల వార్షిక దినోత్సవానికి ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. శ్రీధర్ అధ్యక్షత వహించారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మశ్రీ బి. శేషాద్రిశాస్త్రి పాటశాల కార్యక్రమాలను విద్యార్థులే నిర్వహించుకోవడంవల్ల ప్రజాస్వామ్యానికి మంచి శిక్షణ పొందినవారవుతారని తెలిపారు. 7 వ తరగతి విద్యార్థిని కుమారి నిమ్మలత దివేదిక చదివారు. శ్రీ వందేమాతరం వీరభద్రరావు కూడా మాట్లాడారు. సాహిత్య, క్రీడా, వ్యాయామ, వృత్తి విద్య, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ శోభనాద్రిశాస్త్రి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ సంజీవయ్య వందన సమర్పణ చేశారు.

వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగులు, డ్రైవర్లసమ్మెలో పాల్గొంటారు: రసూల్ ప్రకటన

తమ కోర్కెలను వెంటనే పరిష్కరించక పోతే ఈనెల 23 నుండి తలపెట్ట నిరవధిక సమ్మెలో పాల్గొనాలని 8 వేల మంది డ్రైవర్లు, 20 వేల వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగులు ఏకగ్రీవంగా తీర్మానించారని రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం, వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. ఎం. రసూల్ తెలిపారు.

ఎన్. జి. వో. ల కోర్కెల పరిశీలనకు ఇందుకు సంబంధించిన మంత్రితో ఏర్పాటు చేసిన ఉప సంఘం తమ సమస్యలను గురించి కనీసం వినటం కూడా లేదని ఆయన అన్నారు. ఈ విషయాన్ని వెంటనే పరిశీలించాలని ఆయన, ముఖ్యమంత్రిని కోరారు. (వ్య. వి.)

చైనాతో వివాదం పరిష్కారం కోసం అంగుళం భూమినైనా వదిలే ప్రశ్న లేదు

వాజ్‌పాయీ స్పష్టీకరణ: 62 పార్లమెంటు తీర్మానానికి జనతా కట్టుబడి ఉన్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 14: సరిహద్దు వివాదానికి సంబంధించి చైనాతో కుదుర్చుకునే ఎట్టి ఒప్పందంలోనూ భారత భూభాగాన్ని వారికి అప్పగించే ప్రసక్తి లేదని విదేశాంగమంత్రి శ్రీ వాజపేయి కలకత్తా వార పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. 1962 నం. లో పార్లమెంటు ఈ విషయంలో చేసిన తీర్మానానికి జనతా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన చెప్పారు.

ఆ తీర్మానానికి పూర్తిగా కట్టుబడితే పరిహద్దు సమస్య పరిష్కారం సాధ్యమా అని ప్రశ్నించగా, "ఆ సమయం వచ్చినపుడు ఆలోచించవచ్చునని" శ్రీ వాజపేయి అన్నారు.

చైనా పర్యటన, దాని ఫలితం ఇందుకు సంబంధించిన అంశాలపై ప్రధానంగా ఈ ఇంటర్వ్యూ సాగింది.

ఉభయ దేశ భావి సంబంధాలకు సరిహద్దు సమస్య ప్రధాన కీలకమని తమ పర్యటనవల్ల చైనా గ్రహించిందని శ్రీ వాజపేయి అన్నారు. 19 ఏళ్ళుగా సరిహద్దు సమస్యపై అసలు చర్చలే జరగలేదని, మొదటిసారిగా ఈ విషయం ప్రస్తావనకు వచ్చిందని, భారత దేశంతన అభిప్రాయాలు స్పష్టంగా తెలియజేసిందని ఆయన చెప్పారు.

"నేను సరిహద్దు సమస్య పరిష్కారం ప్రధానమని నేను పలుకుటే నప్పుడు నిజమే నని చైనా ఉప ప్రధాని శ్రీ డెంగ్ క్సియావ్ పింగ్ అంగీకరించారు. అయితే ఇది వెంటనే పరిష్కరించడం సాధ్యంకాకపోతే భావితరాలకు వదిలివేయాలని ఆయన అన్నారు. మన తరం ప్రజలు మూర్ఖులని మందు తరానికి ఇది వదిలేయవచ్చునని ఆయన అన్నప్పుడు నేను అంగీకరించలేదు. చైనా నాయకులు, ప్రజలు వివేకవంతులు. వారు ఈ సమస్యను పరిష్కరించగలరు. సరిహద్దు సమస్యకు పరిష్కారం వెంటనే అవసరం అని నేను చెప్పాను" అని శ్రీ వాజపేయి వివరించారు.

నాగా, మిజో తిరుగుబాటుదారులకు చైనా సహాయం గురించి ప్రశ్నించగా, "అది గడచిన పోయిన విషయం" అని వారు పలికి ఇచ్చారని శ్రీ వాజపేయి తెలిపారు. సిక్కిం భారత దేశ అంతర్భాగం అని తాను చెప్పినపుడు వారు మౌనం వహించినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

చైనా పర్యటనకు తీసుకున్న సమయం గురించి వచ్చిన విమర్శలపై విదేశాంగమంత్రిని విలేకరి ప్రశ్నించారు. కంబోడియా పరిణామాలకు ముందే పర్యటన తేదీ నిర్ణయించబడిందని, ఒకసారి వాయిదా పడిన పర్యటనను తిరిగి వాయిదా వేయడం సరికాదని తాను భావించామని ఆయన చెప్పారు.

కంబోడియా పరిణామాలు, వియత్నాంను చైనా శిక్షించగలదని శ్రీ డెంగ్ హెచ్చరిక తెలియగానే, భారత దేశానికి చిక్కులు తెచ్చి పెట్టే ఎటి చర్య తన పర్యటన సమయంలో తీసుకోరాదని ప్రభుత్వం ఢిల్లీలోని చైనా దౌత్య అధికారికి తెలిపిందని విదేశాంగమంత్రి వెల్లడించారు.

చైనాయే తమ దేశం సందర్శించవలసిందిగా గత మార్చిలో ఆహ్వానం పంపిందని, చాలాకాలం తేదీలు నిర్ణయం కాలేదని, చైనా పదేపదే ఈ విషయం గుర్తుచేస్తూ వచ్చిందని, చైనా సందర్శించిన విశిష్ట యాకులు ఢిల్లీలో అగౌరవపుడు, సరిహద్దు సమస్యతో సహా అన్ని అంశాలు చర్చించడానికి చైనా సిద్ధంగా ఉన్నారని తెలిపారని శ్రీ వాజపేయి వివరించారు.

కాశ్మీర్‌పై చైనా వైఖరిని ప్రస్తావించి, పాకిస్తాన్‌కు అనుకూలంగా వారు ప్రకటన చేసిన మాట నిజమే అయినా అది వారు చిరకాలంగా గైకొన్న వైఖరి అని, పాకిస్తాన్ ప్రభుత్వం కూడా చైనాపై ఒత్తిడి చేస్తున్నారని ఆయన చెప్పారు. కాశ్మీర్‌పై భారత వైఖరిని నిర్మొగమాటంగా చైనా నాయకులకు వివరించినట్లు శ్రీ వాజపేయి చెప్పారు.

1957 నం. లో చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై, పోలాండ్ ప్రధాని చేసిన ఒక సంయుక్త ప్రకటనలో కాశ్మీర్ సమస్య భారత్, పాకిస్తాన్ మధ్య సమస్యగా అభివర్ణించడం జరిగింది. పాకిస్తాన్ కూడా సిమ్లా ఒప్పందం అనంతరం తమ వైఖరిని మార్చుకున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఇతర దేశాల జోక్యం లేకుండా ఉభయ దేశాలు కనుగొనాలనే మా వాదం. ఇతరులు జోక్యం చేసుకుని పాకిస్తాన్‌ను ప్రోత్సహిస్తే సమస్య మరింత క్లిష్ట మవుతుంది — అని తాను స్పష్టం చేసినట్లు విదేశాంగమంత్రి తెలిపారు.

భారతదేశాన్ని అవమానం చిక్కించపుడల్లా కించపరచడం చైనాకు అలవాటని, శ్రీ టెంగ్ ఇటీవల బిబిసి వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో భారతదేశంకంటె వియత్నాంలోపలేమైనా దేశమని వ్యాఖ్యానించారని విలేకరి శ్రీ వాజపేయితో అన్నప్పుడు, ఈ ప్రకటనపై భారతదేశం నిరసన తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

చైనామంచి ఆయన పట్ల తేరులతో మద్దారని ప్రజలు భావిస్తున్నారని విలేకరి అన్నప్పుడు, 1962 నం. యుద్ధంలో కోల్పోయిన మైత్రం బూభాగంలో తాను తిరిగి వస్తానని ప్రజలు నిన్నటా భావించలేదని శ్రీ వాజపేయి అన్నప్పుడు అన్నారు. చర్యలునకు ముందు తాను ఇది చైనా నాయకులు అభిప్రాయాలు తెలుసుకునే ప్రయత్నమని మాత్రమే చెప్పానని, ఇంకా అనేక వివాదాంశాలు ఉన్నాయని, వాటిని తొలగించడంలో కొంత ప్రగతి సాధింపబడిందని, ఇది శుభారంభమని ఆయన వివరించారు.

"మితిమీరిన ఉత్సాహం పనికిరాదని నేను చెప్పానే వచ్చాను. పార్లమెంటులో నా ప్రకటన గుర్తు చేసుకోండి. లేనిపోని ఆశలు రేకెత్తిస్తున్నారని శ్రీ వాజపేయి అన్న మరనించారని, 16 గురు గాయపడ్డారని పుడు, ఇది తగని పని అని హెచ్చరించాను. అనేక నీళ్ళగా జరిగిన వాటినిమూడులోజుల్లో చక్కదిద్దలేము" అనిఆయన అన్నారు.

'చైనా నాయకులతో ముఖాముఖి మాట్లాడాలని నా కోరిక. అక్కడ మేము అక్కడ వారు కూడా కొత్తగా అధికారంలో ఉన్నాము. గత సమస్యలను ఇప్పుడు పరిష్కారం కుదుర్చుకుని, భవిష్యత్తులో మార్పులకు సిద్ధపడవలసి ఉన్నది. ఇరుపక్షాలకు ఏకాభిప్రాయాలు ఉన్నాయా? అనేది ప్రశ్న. ఏమైనా పరస్పరం చర్చించుకున్నాము. నా యాత్ర విజయవంతమైందా, విఫలమైందా అనే ప్రశ్నే ఇక్కడ ఉదయించదు" అని ఆయనచెప్పారు.

వియత్నాంపై చైనా జరిపిన దాడి దుష్ప్రచారి అంతర్జాతీయ వ్యూహం గురించి మీ అంచనా ఏమిటి అని విలేకరి శ్రీ వాజపేయిని ప్రశ్నించారు.

ప్రపంచం ఎంతో మారిందని, తమ ఇష్టానుసారం ఇవరినీ ఆదేశించలేమని, పెద్ద దేశాలు గుర్తించవలసి ఉన్నదని విదేశాంగమంత్రి అన్నారు. 'వియత్నాంపై చైనా దాడిని భారతదేశం ఖండించింది. వెంటనే సైన్యాలు ఉపసంహరించాలని కూడా కోరింది. తమ లక్ష్యం పరిమితమైనదనీ, వియత్నాంను శిక్షించడమే తమ ఉద్దేశ్యమని చైనా అంటున్నది. ఇది ప్రమాదకరమైన ధోరణి. ఒక పెద్ద దేశం మరొక చిన్న దేశాన్ని శిక్షించడం అనే ఆలోచన పద్ధతిని మనం తిరస్కరిస్తున్నాం" అని శ్రీ వాజపేయి చెప్పారు.

చైనా ఆయుధ సేకరణ గురించి ప్రస్తావించి, ఇందువల్ల అన్ని దేశాలకు సమస్యలు ఏర్పడుతాయనే విషయాన్ని ఆయన అంగీకరించారు. వియత్నాంపై చైనా దాడి అనంతరం చైనాకుఆయుధాల సరఫరా చేయడం గురించి పాశ్చాత్య దేశాల పునరాలోచనల పద్ధాయని కూడా ఆయన పేర్కొన్నారు.

దక్షిణ ఆసియాలో, ముఖ్యంగా బంగ్లాదేశ్ అవతరణ తర్వాత భారతదేశం అత్యంత ప్రధాన దేశంగా అవతరించిన విషయం ప్రస్తావించి, ఈ స్థితిని చైనా ఆమోదిస్తున్నదా అని విలేకరి ప్రశ్నించగా, ఇరాంటి హోదాను భారతదేశం కోరుకోవడం లేదని, పెత్తందారి వైఖరివల్ల కు మేగాని ప్రయోజనం వుండదని శ్రీ వాజపేయి చెప్పారు. సమానత్వం ప్రతిపదికపై పొరుగుదేశాలతో సంబంధం పెంచుకోవాలనే మన లక్ష్యమని ఆయన అన్నారు.

మన విదేశాంగ విధానంలో అమెరికా వల్ల మొగ్గు ఉన్నదనే భావాన్ని శ్రీ వాజపేయి త్రోసిపుచ్చారు. ఇలాంటి భావం కలగడానికి ఒక ఆధారం ఉదహరణగా చూపమని ఆయన సవాలు చేశారు. అవసరంగా ఇలాంటి ప్రచారం సాగుతున్నదని ఆయన అన్నారు.

భారతదేశం, సోవియటీయా, బ్రెజిల్, నైజీరియా, ఇండోనేసియా, మరికొన్ని దేశాలతో ఒక విధమైన సంబంధిత రూపాన్ని అమెరికా సృష్టిస్తున్నదని అమెరికా అధ్యక్షుని జాతీయ భద్రతా వ్యవహారాల సలహాదారు శ్రీ బ్రెజిన్‌స్కీ పేర్కొన్న విషయం గురించి విలేకరి శ్రీ వాజపేయిని ప్రశ్నించారు.

ఇలాంటిదే ఏమీలేదని, సూచన ప్రాయంగా కూడా తాము ఈ విషయం వినలేదని అంటూ, ప్రజలకు తెలియకుండా ప్రభుత్వం ఏ పని చేయబోదని శ్రీ వాజపేయి పునరుంచారు.

పాకిస్తాన్‌కు మళ్ళీ అమెరికా ఆయుధాలు సమకూరుచేసే అవకాశాల గురించి ప్రశ్నించగా, గత చరిత్రనుంచి అమెరికా గుణపాఠం నేర్చుకోవాలని, ఆయుధాలు పొందిన దేశాలకేగాక, ప్రాంత దేశాలు, అమెరికా ప్రయోజనాలకు కూడా ఇలాంటి చర్య నష్ట దాయకమైన విషయంగా వారు గ్రహించాలని విదేశాంగమంత్రి అన్నారు.

"పాకిస్తాన్ పట్ల సుహృద్భావం వినా మనకు వేరే ఉద్దేశ్యం లేదు. ఆ దేశం బలంగా, సుస్థిరంగా వుండాలనే కోరుకుంటున్నాం" అని ఆయన చెప్పారు.

ఇరాన్ పరిణామాల నుంచి గుణపాఠం నేర్చుకోనదానికి మన అమెరికన్ మిత్రులు సిద్ధంగా లేకపోతే దేనుడే వారిని రక్షించాలి. ఎన్ని ఆయుధాలున్నా షా నిలబడలేకపోయారు —అని శ్రీ వాజపేయి వ్యాఖ్యానించారు.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగించడానికి ఉన్న అవకాశాలను భారత దేశం వదులుకోలేదని శ్రీ వాజపేయి పునరుద్ఘాటించారు. అణుశక్తి సంబంధించిన రక్షణలు అన్ని దేశాలకూ వర్తించాలనేదే మన వైఖరి. ఈ విషయంలో వివక్షతను పూర్తిగా తిరస్కరించాలి. అమెరికా, భారత దేశాలకు ఈ విషయంలో భేదాభిప్రాయం ఉన్నది. అన్నిదేశాలు రక్షణలు ఆమోదించకపోతే మనమూ ఆమోదించనని — అని విదేశాంగమంత్రి వివరించారు.

అమెరికాలో కొత్తగా అమోదించిన శాసనం తారాపూర్ అణు విద్యుత్ కేంద్రానికి ఎందుకు పర్మిట్ చేయాలో తమకు అర్థంకాని విషయమని ఆయన అన్నారు. ఇంధనం సరఫరా ఒప్పందం అంతకుపూర్వం ఎప్పుడో చేసుకున్నదని, పాత ఒప్పందాలకు ఈ శాసనం వర్తించరాదని ఆయన చెప్పారు.

అణుశక్తి భద్రతకు సంబంధించి సిఫార్సులు చేసే నిపుణుల బృందం నియామకం గురించి వివరిస్తూ, ఇందులోని అయిదుగురు సభ్యుల్లో, భారత్, అమెరికాకు చెందిన వారు ఇద్దరు ఉంటారని, మిగిలిన వారు ఇతర దేశాలకు చెందిన వారని ఆయన చెప్పారు. ఈ బృందం అంతర్జాతీయంగా అణుశక్తి భద్రతకు సంబంధించిన రక్షణలు పరిశీలిస్తుందని, అణ్వస్త్ర దేశాలకు, కానివాటికి కూడా ఎటి జేదం లేకుండా రక్షణలు వర్తించాలనే మనం కోరుతున్నామని ఆయన అన్నారు.

చరణ్‌కు, జనతా సభ్యులకు వాగ్వాదం

న్యూఢిల్లీ, మార్చి 14: జనతా పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో పలువురు సభ్యులు కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలకు తీవ్రంగా విమర్శించారు. ఆర్థికమంత్రి శ్రీ చరణ

ప్రకటన

పల్లా అప్పలనాయుడు అండ్ బ్రదర్స్ వెంట్రి
నం. కాంచారిపేట, రాజాం-1. పోస్టు 319
మా మంచి "సెల్ఫిష్టిగా" మరి
తయారుచున్న శ్రీ వి. మహదేవప్పయ్యబాబుగారు
వేలివుంచి (10-3-79) నుండి మంచి తొ
గింపబడ్డారు. అతనికి మాకుగానీ మరియు మరి
యేవుటువంటి వ్యక్తి సంబంధములేదు. అతనితో మా
సంస్థకు మిత్రులుమాత్రం కాని, వ్యాపారములుకాని
జరుపుటకు కొట్టుకొనబడి మా సంస్థకి
ఏ విధమైన బాధ్యతలేదని నిర్ణయపరచగలము.
ప్రజాలకి తెలియగలరు.
10-3-79, రాజాం.

WANTED

Wanted Pharmaceutical Distributors cum Propagandists for Andhra Pradesh (District wise).

Those having sufficient facilities such as Wholesale Drug Licences, C.S.T. Regn., and Representatives may apply to:

MERPHA LABORATORIES,
Post Box No. 906,
Trichy.620018

వేలం ప్రకటన

జి. పి. సూర్యారావు & కంపెనీ, పాత
బ్రోకర్లు, 19 బజారువీధి, తిరుపతి వారిచ్చిన
అధికారం ఉన్న గడువుదాటిన బంగారు, వెండి
నగలను మరియు ఇతర వస్తువులను తేది
2.4.79న 8/519 వంటవీధి, తిరుపతి
కంటు బహిరంగముగా వేలము చేయబడును.
గమనిక:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఋణ
పరిహార చట్టము 7/77 జతపరిచి నియమాలు
నిబంధనలు పర్యంతునెడల తగు నిదర్శనము
లతోనేమున్నదేలా వేలంపాటలోపల విడుదలపరచ
బడ్డవారు వేలము వేలంపాటలు నిలిచిపోయి అరకబడును.
జి. పి. సూర్యారావు, జి. ఎస్ పి.,
ప్రభుత్వ అనుమతి నొందిన వేలంపాట.
528, పెద్ద వీధి, తిరుపతి.



రేపే ఉదయం ఆటతో విడుదల!
ఈ దిగువ కేంద్రాలలో!

విజయవాడ	....	శ్రీ రామా టాకీస్
గుంటూరు	....	లిటిల్ కృష్ణా థియేటర్
విశాఖపట్టణం	....	జ్యోతి థియేటర్
నెల్లూరు	....	కనక మహల్
రాజమండ్రి	....	శ్యామలా టాకీస్
కాకినాడ	....	పద్మప్రియ ఏ/సి
ఏలూరు	....	విశ్వశాంతి థియేటర్
తెనాలి	....	శ్రీ వెంకటేశ్వర టాకీస్
మచిలీపట్నం	....	శ్రీ దుర్గా మహల్
ఒంగోలు	....	శ్రీరామా థియేటర్
పాలకొల్లు	....	శ్రీ వెంకటరామా ఏ/సి
హైదరాబాద్	....	సుదర్శన్ 35 ఎంఎం
(ఉదయం 11-30 గంటల ఆటలు మాత్రమే)		
హైదరాబాద్	....	కమల్
హైదరాబాద్	....	మీరా టాకీస్
సికింద్రాబాద్	....	అంజలి థియేటర్
[ఉదయం 11-30 గంటల ఆటలు మాత్రమే]		
సికింద్రాబాద్ (తిలకనగర్)	....	శ్రీ దేవి
ఖమ్మం	....	అంబే పిక్చర్ ప్యాలెస్



రాయలసీమలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలు

న్యూఢిల్లీ, మార్చి 14:
రాయలసీమ జిల్లాల్లో 1978—79 సంవత్సరానికి గ్రామీణ విద్యుదీకరణకు 21 పథకాలను గ్రామీణ విద్యుదీకరణ సంస్థ మంజూరు చేసింది.

ఈ పథకాలకు రు. 4.24 కోట్ల రుణం అందుతుంది. 344 గ్రామాలకు, 13,460 వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ లభిస్తుంది.

శ్రీ పి. రామగోపాలనాయుడు ప్రశ్నకు ఇంధన మంత్రి శ్రీ పి. రామచంద్రన్ అందించిన లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాలు తెలిపారు.

1978—79 సం. లో గ్రామీణ విద్యుదీకరణ సంస్థ వివిధ రాష్ట్రాల్లో 588 పథకాలకు రు. 180.85 కోట్ల రుణ సహాయం అందించింది.

వాణిజ్య సమాఖ్య అధ్యక్షుడిగా చంద్రకాంత్ షా

హైదరాబాదు, మార్చి 14:
ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడిగా 1979 సం. కు. శ్రీ చంద్రకాంత్ హెచ్. షా ఎన్నికయ్యారు.

సమాఖ్య 62 వ వార్షికసభ సమావేశం సంగళవారంనాడు నగరంలో జరిగింది.

శ్రీ చంద్రకాంత్‌షా కర్నూలుకు చెందిన వాణిజ్య ప్రముఖులు. ఆయన వయసు 47 సంవత్సరాలు. నూనె, నూనెగింజలు, చక్కెర, ధాన్యం ఆయన ప్రధాన వ్యాపారం.

బాంగ్‌కాక్, మార్చి 14:
ఆగ్నేయ ప్రాంతంలోని హోయాంగ్ లియన్‌సన్ రాష్ట్రం, మొంగ్‌కాయ్ నగరం చుట్టు ప్రక్కల ప్రాంతా లన్నింటిలోను చైనా భూటకీన ఎల్రంగాదాడులు కొనసాగిస్తూనే వున్నదని హనోయ్ రేడియో చెప్పింది.

రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే యూరియా వినియోగం
—రైతులకు శ్రీ ధర్మరాజన్ సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
గుంటూరు, మార్చి 14: ఆంధ్రప్రదేశ్‌లో యూరియా వినియోగానికి పంటలో అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఏడాదికి రెండు లక్షల టన్నుల మాత్రమే యూరియా గుంటూరుకు వస్తుందని ఈ సంవత్సరం మధ్య నుంచి కాకినాడలో నిర్మితమైన ఫర్టిలైజర్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభమై సంవత్సరానికి 5 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి కాగలదని, ప్రతి ఆంధ్రప్రదేశ్‌కి, పరిశ్రమ ఐదుటన్నుల్లోనికి కాకుండా, ఇక్కడ ఉత్పత్తి అయ్యేది అంతా రాష్ట్రంలోనే వినియోగించడానికి రాష్ట్ర వ్యవసాయశాఖ, రైతాంగం, తమిళనాడు సహకార సహకారంతో తోడ్పడుతాని రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వ యూనిటూన్య సంస్థ) మార్కెటింగ్ మేనేజరు శ్రీ పి. ఎస్. ధర్మరాజన్ విన్నవించుకున్నట్లు విజ్ఞప్తి చేశారు.

ఆ సంస్థ గుంటూరు జిల్లా కీలర్ల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, భారతీయ అవసరమైన ఫెర్టిలైజర్‌లో సగం ఇప్పటికీ విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఈ పరిస్థితి పోయి స్వయం సమృద్ధిని సాధించాలని, యూరియా, పంటకీర్ల విరుపుల తక్కువ వ్యయంపై తయారైన రైతు వ్యవసాయ అవుర్లు అగ్నేందుకు కూడా తోడ్పడాలని ఆయన కోరారు.

రైతు క్షేమమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని, కీలర్లు రైతులతో ఇతోధిక సంబంధాలు పెట్టుకొని, విరుపుల సక్రమ వినియోగాన్ని అభివృద్ధి పరచాలని ఆయన కోరారు. సుఫలాన్నై ఇదివరకు కొన్ని అపోహలు ఉన్నాయని, అప్పుడు భారత దేశంలో ప్రప్రథమంగా ఫీల్డ్ రూపంలో పంటకీర్ల ఆసాయనిక విరుపు "సుపల" (ఎ. ఎస్. పి.) 20; 20; 0 ను విడుదల చేస్తున్నామని, సుఫలా పేరుకు తొలగించి దానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరుతున్నామని, ఆయన తెలిపారు.

గుంటూరు జిల్లా వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ మాలకొండయ్య సభకు ప్రారంభిస్తూ, భారతదేశ జిల్లాలో అమ్మింటిలో కంటే గుంటూరు జిల్లాలో ఫెర్టిలైజర్ల వినియోగం ఎక్కువ అని, బహుశా అమెరికాలో జిల్లా స్థాయిలో గుంటూరు ఎక్కువ కావచ్చునని, రాష్ట్రంలో ఏడాదికి ఒక లక్ష ఇరవై వేల టన్నుల నత్రజని విరుపులు వాడగా, ఒక్క గుంటూరు జిల్లాలోనే 35వేల టన్నులు వినియోగించబడుతున్నదని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ పర్వతారావు విరుపుల కీలర్లు పాటించవలసిన ముఖ్యమైన అంశాలు వివరించారు. ఆర్. సి. ఎస్.కు, చెందిన మరొక ఉన్నతాధికారి శ్రీ మనీల్ కుమార్ ప్రసంగించారు.

వ్యాపారంలో ఉత్పత్తి అయ్యే సమస్యలు గురించి కీలర్ల తరపున పరిశ్రమ పుట్టారావు, శ్రీ శ్రీనివాసరావు, ఆగ్రో ఇండస్ట్రీస్ తరపున శ్రీ వేణుగోపాలకృష్ణ, జిల్లా మార్కెటింగ్ సహకార సంస్థ తరపున శ్రీ సీతారామయ్య, తెనాలి వ్యవసాయ శాఖ అధికారి శ్రీ కంగారావు, ప్రసంగించిన మీదట ఆర్. సి. ఎస్., విజయవాడ ఏరియా మేనేజరు శ్రీ టి. అయ్యరామారావు ప్రసంగిస్తూ, భారీ విరుపుల అమ్మకం తలపెట్టిన వ్యాపారవ్యూహం జరుగుతుంటం కావడానికి కీలర్లు, రైతులు సహకరించాలని కోరారు. హైదరాబాద్ ఏరియా మేనేజరు శ్రీ జి. వరంధామరావు తన ప్రసంగంలో కీలర్లకు కూడా ఐ. ఎం. ఎస్, రుణాలకు అవకాశం ఉందన్నారు.

శ్రీ సి. చెలపతిరావు వందన సమర్పణతో ఉదయం సమావేశం సమాప్తమైంది.

23 నుండి ఎన్. జి. వో. ల నిరవధిక సమ్మె

కర్నూలు, మార్చి 14:
తమ కోర్కెల సాధనకై రాష్ట్రంలోని 22 వివిధ సంఘాలకు చెందిన 5 లక్షల మంది ఉద్యోగులు మార్చి 23 నుండి నిరవధిక సమ్మె చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో. ల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎం. కాశీ విశ్వనాథం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని శాఖలు మూసివేయబడుతాయని, పని స్తంభించిపోతుందని ఆయన తెలిపారు.

రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో తాము పర్యటించామని, తమ న్యాయమైన కోర్కెల పరిష్కారం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపట్ల ఎన్. జి. వో. లు విరక్తితో వున్నారని ఆయన అన్నారు. చుట్టుప్రక్కనగల రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్నాటకలలో ఎన్. జి. వో. లకు జీతాలు పెంచుతూ ఇస్తున్నారని, కేరళలో మాత్రమే 25 శాతం వ్యయం చేయటం జరుగుతున్న దని కాగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వానికి వస్తున్న రెవిన్యూలో 19 శాతం వ్యయం చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సాధ్యగా పనిచేసేందుకుగాను ఎన్. జి. వో. ల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎన్. ఎఫ్. సి. ఉద్యోగుల సంఘం కార్యవర్గం

హైదరాబాద్, మార్చి 14:
న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్. ఎఫ్. సి.) ఉద్యోగుల సంఘం ఎన్నికలు మంగళవారంనాడు ఇక్కడ జరిగాయి. ఈ క్రిందివారు నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు:— శ్రీ షేక్ పాషా వలీ, ఉపాధ్యక్షులు: శ్రీ నండూరి మురళీధర్, శ్రీ సి. హెచ్. సింగయ్య. ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎ. సోమానందరావు, వ్యవస్థాపక కార్యదర్శి: శ్రీ సి. హెచ్. కోటయ్య. సహాయ కార్యదర్శి: శ్రీ ఎం. ఆర్. ఎస్. పిళ్లై. కోశాధికారి: శ్రీ సుభాష్.

TELECOMMUNICATIONS ANDHRA PRADESH

టెలిగ్రాఫ్ స్టోర్సును జంట నగరముల లోపల రవాణా చేయుటకు టెండరు

ది 1.5.79 నుండి 30.4.80 వరకు హైదరాబాద్ ఆర్.ఎస్., సికిందరాబాద్ ఆర్.ఎస్. మరియు కాచిగూడ స్టేషన్‌నుండి టెలిగ్రాఫ్ స్టోర్స్ డిపో, పద్మారావునగర్, సికిందరాబాదుకు టెలికాం స్టోర్సును మోటార్ లారీల ద్వారా రవాణా చేయుటకు భారత రాష్ట్రపతి తరపున డైరక్టర్, టెలికమ్యూనికేషన్స్ (పి& ఎ) ఆంధ్రప్రదేశ్ వారిచే సీలు వేసిన టెండర్లు 1979 మార్చి 30 తేది సా. 3గం.వరకు అందుకొనబడి అదేరోజు సా. 4గం.కు తెరువబడును.

టెండరు ఫారములు నియమ నిబంధనలకు రూ. 5 ను పోస్టాఫీసు లేదా టెలిగ్రాఫ్ ఆఫీసులో చెల్లించి ఆపై పొందిన లొక్కపు రసీదు (ఎ.సి.జి. 67) ను దాఖలు పర్చి ప్లానింగ్ బ్రాంచి టెలికాం, ఆంధ్రప్రదేశ్, సి.టి.ఓ. కాంపౌండ్, సికిందరాబాదు—500003 నుండి పొందవచ్చును. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు ది. 29.3.79 సా. 5 గం.ల వరకు తీసుకొనబడును.

ఏ కారణములను తెలుపకుండగనే ఏదేని టెండరును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు జనరల్ మేనేజర్ టెలికమ్యూనికేషన్స్ వారికి అధికారం గలదు.

బుచ్చిపల్లి గ్రామ పంచాయితీ - టెండరు నోటీసు

కె. ఓ. నెం. 195/78. తేది 9.3.79

పశ్చిమగోదావరి జిల్లా తణుకు తాలూకా, బుచ్చిపల్లి గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి వారిచే గాని, వారిచే అధికార మీయబడిన మరి యొకరిచే గాని ఈ క్రింది తేదీలలో మూసబడిన బాటికి సీల్డు టెండర్లు పంచాయితీ ఆఫీసు వద్ద 23.3.79 వ తేదీ శుక్రవారం సాయంత్రం గం. 4 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున సదరు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలు కాలమందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ధరావతు
1.	లక్షిత నీటి సరఫరా పథకములకు 5 హార్సుపవరు గల ఎలక్ట్రికల్ మోటారు మరియు 0.4", 0.3" అంగుళముల పంపుసెట్టు సప్లయి చేయుట.	రూ. 50
2.	లక్షిత నీటి పథకపరా బావులకు 0.4" అంగుళముల సెక్షను పైపు మరియు 0.3" అంగుళముల ఫిల్టరు డెలివరీ పైపు సప్లయి చేయుట.	25
3.	పంచాయితీ పరియాలోని జోగిరాజా కైపు మిల్లు నుండి 250' అడుగుల పట్టికు పైపు కైపుకు 1½" అంగుళముల వ్యాసం గల జి. ఐ. పైపు సప్లయి చేయుట	25
4.	పంచాయితీ పరియాలోని మామా సుబ్బలక్ష్మి సా మిల్లు నుండి శ్రీ రామచంద్రా కైపుమిల్లు వరకు 650' అడుగుల పట్టికు పైపు కైపుకు 0.2" అంగుళముల వ్యాసం గల జి. ఐ. పైపు సప్లయి చేయుట.	25

(సం) పులవర్తి వెంకన్న,
కార్యనిర్వహణాధికారి,